ANDHRA JYOTI, VIJAYAWADA. Regd. No. H 543

ఉదయం ★★ Telephone : 4743

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

12/404

చందా రేట్లు

	ఏజెంట్ ద్వారా రు. పై.	పోస్టు ద్వారా రు.
ఒక మాసానికి	3-75	5-00
మూడు మాసాలకు	11-25	15-00
ఆరు మాసాలకు	22-50	30-00
సంవత్సరానికి	45-00	60-00

సర్క్యులేషన్ మేనేజర్,
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ-2.

ఆంధ్రజ్యోతి
సచిత్ర వార పత్రిక
★
మీ కుటుంబానికి ఉత్తమ కాలక్షేప సాధనం
వారం వారం తప్పక చదవండి
★
పేజీలు : 64 * వెల : 40 పైసలు

సంపుటి 10 :: సంచిక 212 | విజయవాడ, ఫిబ్రవరి 5, 1970 గురువారం | 6 పేజీలు :: 12 పైసలు

కేంద్రమంత్రి రఘురామయ్యతో తెలంగాణా నాయకుల చర్చలు

సమస్యను సత్వరమే పరిష్కరించకపోతే పదిమంది కాంగ్రెసు ఎం.పి.లు ప్రతిపక్షంలో చేరగలరని స్పష్టీకరణ

ఉభయ కాంగ్రెస్ పక్షాలతో తెలంగాణా పి.సి.సి. తగ్గింపులు

అసెంబ్లీలో ప్రతిపక్షంగా వ్యవహరించాలని కార్యవర్గ సమావేశంలో నిర్ణయం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 4—

భారత జాతీయ కాంగ్రెస్‌లోని రెండు పక్షాలలో దేనితోను చేరకుండా స్వతంత్రంగా వుండాలని తెలంగాణా ప్రదేశ్ కాంగ్రెస్ కార్యవర్గం నేడు నిర్ణయించింది.

ప్రతిపక్ష స్థానంలో కూర్చోవాలని, శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రభుత్వానికి మద్దతును ఉపసంహరించాలని గత మూడింటా కొందరు లెజిస్లేటర్స్ చేసిన నిర్ణయంపట్ల కార్యవర్గం హర్షం ప్రకటించింది.

కాంగ్రెస్ కార్యవర్గం చేసిన ఈ రెండు తీర్మానాలను బట్టి రేపు జరగనున్న పార్టీ సర్వసభ్య సమావేశం ముందు వుంచుతారు. శ్రీ గోవర్ధనరెడ్డి ప్రతిపాదించిన ఒక సవరణ దినహోయిస్తే ఈ రెండు తీర్మానాలను కార్యవర్గం ఏకగ్రీవంగా ఆమోదించింది. తెలంగాణా ప్రాంతానికి చెందిన పార్లమెంటు సభ్యులు బట్టి విధానాన్ని అవలంబించి ఇందిరా గాంధీ ప్రభుత్వానికి మద్దతును ఉపసంహరించుకోవాలని శ్రీ [illegible] రేపు జరిగే [illegible] సమావేశంలో తన సవరణ గురించి [illegible] శ్రీ గోవర్ధనరెడ్డి ప్రతిపాదించిన తీర్మానాలకు వివరణలతో మాట్లాడుతూ చెప్పారు.

కాసనసభలో ఏర్పడనున్న కొత్త తెలంగాణా పక్షానికి తగిన పేరును [illegible] సవరణపై రేపు సర్వసభ్య సమావేశం చర్చిస్తారు. దీనికి తెలంగాణా లెజిస్లేచరీ పార్టీ అనిగాని, తెలంగాణా యూనిటీ ఫ్రంట్ అనిగాని నామకరణం చేయాలని కొందరు సూచిస్తున్నారు.

శ్రీ రామచంద్రారెడ్డికి కొత్త పార్టీ నాయకత్వం

విశ్వసనీయ వర్గాలద్వారా తెలిసిన సమాచారం ప్రకారం కొత్తపార్టీ నాయకత్వ బాధ్యత శ్రీ నూకల రామచంద్రారెడ్డిగాని, శ్రీ వి. రాజారామారావుగాని స్వీకరిస్తారని తెలుస్తున్నది.

పార్టీలతో సంబంధం లేకుండా ఏ పార్టీ [illegible] అయినప్పటికి ప్రత్యేక తెలంగాణా [illegible] ప్రధానోద్దేశం సేకరణకోసే వారు [illegible] పార్టీలో సభ్యులుగా చేరవచ్చునని [illegible] స్పష్టపరచారు.

[illegible] ప్రతిపక్షంలో కూర్చోవాలన్న నిర్ణయానికి వచ్చిన తెలంగాణా కాంగ్రెస్ [illegible] అసెంబ్లీలో 35 మంది, [illegible] పదిమంది వున్నట్టు తెలంగాణా [illegible] సమావేశం తర్వాత విలేకరులతో శ్రీ జి. [illegible] చెప్పారు.

ప్రత్యేక తెలంగాణా ఉద్యమ సేకరణ జరగాలని వాదించే [illegible] విశాలాంధ్రకి శ్రీ మాకల [illegible] శ్రీ వి. వి. రాజారామారావు [illegible] వస్తారు.

శ్రీ [illegible] అధ్యక్షతన జరిగిన ఈ కాంగ్రెస్ సమావేశంలో ఆమోదించిన తీర్మానాలు ప్రత్యేక తెలంగాణా ఆందోళన [illegible] పరిరక్షించి, ప్రత్యేక తెలంగాణా [illegible] పరిస్థితుల గురించి [illegible] తెలంగాణా పి. సి. సి. గురించి శ్రీ బ్రహ్మానంద రెడ్డి [illegible] రాష్ట్రపతి పాలన [illegible] ఏర్పాటు చేయడం [illegible] నిలిపివేయడం కూడా ఈ తీర్మానాలు [illegible]

[illegible] ఇలా వివరించారు.

[illegible] ప్రదేశ్ కాంగ్రెస్ [illegible] ఏకాభిప్రాయాన్నికూడా ప్రదర్శించలేదు. ప్రస్తుతం భారత జాతీయ కాంగ్రెస్ [illegible] రామంతో కొత్త పరిస్థితులు [illegible]. ఉభయ కాంగ్రెసు పార్టీలు [illegible] కూడా ప్రత్యేక తెలంగాణా [illegible] పరిపాలనా సేకరణ జరగాలని [illegible] అభిప్రాయపడ్డారు. [illegible] ఏ పార్టీలోనూ [illegible] పుండాలని [illegible] నిర్ణయిస్తున్నారు [illegible] పి.సి.సి. సంబంధం [illegible] పార్లమెంటు సభ్యులు, పంచాయతీ [illegible] స్థానిక సంస్థల సభ్యులకు [illegible] ఇచ్చే అధికారాన్ని కార్యవర్గం [illegible] గుర్తించారు.

దేశ స్వాతంత్ర్యసమరంలో అమరులు జరిపిన త్యాగాల సంస్మరణదినం (జనవరి 30) నాడు రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి రాజ్‌ఘాట్‌లో గాంధీజీ సమాధికి పుష్పాంజలి సమర్పిస్తున్న దృశ్యం

కేంద్రం అనిశ్చిత వైఖరి దృష్ట్యా ఈ చర్య గైకొంటున్నట్టు వివరణ

హైదరాబాద్, ఫిబ్రవరి 4—

తెలంగాణా కాంగ్రెసు సీనియర్ నాయకులు నేడు కేంద్రమంత్రి శ్రీ రఘురామయ్యతో తెలంగాణా పరిస్థితిని గురించి చర్చించారు.

పార్లమెంట్ బడ్జెట్టు సమావేశంలో దాదాపు పది మంది తెలంగాణా కాంగ్రెసు ఎం. పి. లు ప్రతిపక్షంలో చేరగలరని వారు ఆయనతో చెప్పినట్టు తెలుస్తున్నది.

శ్రీ రఘురామయ్య ఢిల్లీనుంచి విమానంలో విజయవాడ మీదుగా ఏగంపేట విమానాశ్రయంలో ఆగిన సందర్భంలో తెలంగాణా నాయకులు ఆయనతో చర్చలు జరిపారు.

పార్లమెంటు బడ్జెట్టు సమావేశంలో దాదాపు పది మంది కాంగ్రెసు ఎం. పి.లు ప్రతిపక్షం మార్చుకొనగలరని ఆయనకు వారు చెప్పినట్టు తెలుస్తున్నది.

కాంగ్రెసుపార్టీలో చీలిక వచ్చినప్పుడు తెలంగాణా కాంగ్రెసు ఎం. పి. లు, ఎం. ఎల్. ఎ. లలో ఎక్కువ మంది అధికార కాంగ్రెసులో చేరారు. అయితే తెలంగాణా సమస్యను కేంద్ర నాయకత్వం పరిష్కరించలేకపోవడంతో అధికార కాంగ్రెసు పట్ల వారు ఆగ్రహంతో వున్నారు.

కొంతమంది తెలంగాణా కాంగ్రెసునాయకులు బట్టులు శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రభుత్వానికి తమ మద్దతు ఉపసంహరించుకొనాలని నిర్ణయించుకొన్నట్టు కూడా శ్రీ వి. వి. రాజారామారావు శ్రీ రామచంద్రారెడ్డి గారలు కేంద్రమంత్రికి చెప్పారు.

అసెంబ్లీ బడ్జెట్టు సమావేశంలో ప్రత్యేక తెలంగాణా వాదులు, మోడరేట్స్ కలిసి దాదాపు 35 మంది ప్రతిపక్షంలో కూర్చొనగలమని వారు చెప్పారు.

తెలంగాణా సమస్యను పరిష్కరించడంలో కేంద్ర నాయకత్వం అనిశ్చిత వైఖరి వల్ల తాము ఈ చర్య గైకొనవలసి వచ్చినట్టు తెలంగాణా నాయకులు స్పష్టంచేశారు.

తెలంగాణా సమస్యను పరిష్కరించాలని ప్రజానీకం తొందరపడుతున్నారని ఈ విషయంలో మరికొంత ఓర్మి వహించి, కేంద్ర నాయకత్వం వల్ల విశ్వాసం వుంచాలని శ్రీ రఘురామయ్య వారికి విలపోయవలసినట్టు తెలుస్తున్నది.

ఎస్. ఎస్. పి; పి. ఎస్. పి. ల విలీనం ప్రతిపాదన

జార్జి ఫెర్నాండెజ్ హర్షం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4— పి. ఎస్. పి. సంయుక్త సోషలిస్టు పార్టీలు విలీనం కావాలన్న పి. ఎస్. పి. ప్రతిపాదనను సంయుక్త సోషలిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ జార్జి ఫెర్నాండెజ్ హర్షం ప్రకటించారు.

ఇటువంటి విలీనానికిగల అవరోధాలను ఎస్. ఎస్. పి. స్వయంగా పరిశీలిస్తున్నదని కూడా ఆయన వివరించారు.

ఎస్. ఎస్. పి. జాతీయ కమిటి రేపు వారణాసిలో సమావేశమవుతుందని పి. ఎస్. పి. నాయకులతో ఈ విషయంపై చర్చలు జరపడానికి ఒక కమిటీని నియమించగలదని కూడా శ్రీ ఫెర్నాండెజ్ చెప్పాడు.

దక్షిణ మధ్య రైల్వే ఉద్యోగుల రిలే విరాహార దీక్ష మూడవ రోజున [illegible] నట్టు హిందీ వార్త.

24,855 కోట్లతో చతుర్థ ప్రణాళిక

పబ్లిక్ రంగంలో పెట్టుబడులను 1481 కోట్లు పెంచాలని కూడా కేంద్రం నిర్ణయం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4

పెట్టుబడులను 24 వేల 855 కోట్ల రూపాయల మేరకు పెంచిన చతుర్థ ప్రణాళికను కేంద్ర మంత్రివర్గం నేడు ఆమోదించింది.

ఈ ప్రణాళిక జాతీయాదాయవృద్ధి మంత్రి ఆమోదానికి పంపబడుతుంది.

మంత్రి మార్చిలో సమావేశమవుతుంది.

ముసాయిదా ప్రణాళికలో రూపొందించబడిన పెట్టుబడికన్నా 457 కోట్లు అదనంగా అంటే 24 వేల 855 కోట్ల మేరకు ఆమోదించబడింది.

తొలి ప్రణాళికను ప్రణాళికాసంఘం కడచిన వారం సమావేశమై సవరించింది.

ఈ కొత్త ప్రణాళికలో పబ్లిక్‌రంగం పెట్టుబడుల మొత్తం 1481 కోట్ల రూపాయల మేరకు పెంచబడింది. ముసాయిదా ప్రణాళికలో ఈ మొత్తం 14398 కోట్లు మాత్రమే.

ఈప్రణాళికపై మంత్రివర్గం నేడు సుమారు మూడు గంటలసేపు చర్చలు జరిపింది.

ఇటీవల కొంచెం వారాలుగా కొన్ని సరకుల ధరలు విపరీతంగా పెరిగిపోయిన పరిస్థితినికూడా మంత్రివర్గం గమనించినట్టు తెలుస్తున్నది.

అయితే గ్రామాదులలో వ్యవసాయ విస్ఫోటం వచ్చిన అనంతరం ప్రజల కొనుగోలు శక్తి పెరిగినందువల్ల ధరలు పెరిగినట్లు వివరించబడింది.

గృహనిర్మాణ శాఖ పథకానికి ఆమోదం

కేంద్ర గృహనిర్మాణ మంత్రిత్వ శాఖ తనకు తానుగా పనులను సంపాదించుకొనాలనుకొన్న రెండు వందల కోట్ల రూపాయల రివాల్వింగ్ నిధికి ప్రణాళికా సంఘం, ఆర్థిక మంత్రిత్వ శాఖ ఆమోదాన్ని తెలియజేశాయి.

కేంద్ర మంత్రివర్గం నేడు ఆమోదించిన ప్రణాళికలో ప్రణాళికా సంఘం లాంఛనప్రాయంగా పదికోట్ల రూపాయలను అవకాశం కల్పించింది.

రివాల్వింగ్ నిధితో నిర్వహించే కార్యక్రమంలో మొదటి సంవత్సరాన్ని (1970—71)కి ఆర్థిక మంత్రిత్వ శాఖ రెండు కోట్లు కేటాయించింది.

ప్రణాళికా సంఘం లాంఛనంగా పది కోట్ల రూపాయలు కేటాయిస్తూ, రివాల్వింగ్ నిధితో నిర్వహించే పథకాలను పునః పరిశీలించడానికి అవసరమైతే కేటాయించడానికి గృహనిర్మాణ పథకాలను సమర్పించవలసిందని ప్రణాళికా సంఘం కోరింది.

తమంత తాముగా పథకాలను ఎలా నిర్వహించుకో గలిగినది, అందులో కేంద్రం నిధి ఎలా ఉపయుక్తమవుతుంది వివరించే బట్టుగా పథకం ప్రతిపాదనలను ఈ నెల 15 వ తేదీలోగా కేంద్రానికి సమర్పించవలసిందని కేంద్ర గృహనిర్మాణాల మంత్రి శ్రీ కె. కె. షా కడచిన నెల రాష్ట్రాల మంత్రుల సమావేశంలో కోరారు.

రాష్ట్రాలనుంచి ప్రతిపాదనలు వచ్చిన తరువాత, ప్రణాళికా సంఘం కేటాయించిన 10 కోట్ల రూపాయలు తాత్కాలికమైనదే కనుక ఇంకా ఎక్కువ కేటాయించాలని గృహనిర్మాణాల మంత్రిత్వశాఖ కేంద్రాన్ని కోరుతుంది.

ఈ లోగా కేంద్రగృహనిర్మాణ మంత్రిత్వ శాఖ రివాల్వింగ్‌నిధితో కార్యక్రమాలు నిర్వహించడానికిగాను కేంద్ర గృహనిర్మాణాల సంస్థను ఏర్పాటుచేస్తుంది.

రు. 20 కోట్ల పెట్టుబడితో గృహనిర్మాణ సంస్థ ఏర్పాటు

కేంద్ర మంత్రివర్గం ఆమోదం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4—

స్వల్ప ప్రణాళికలో భాగంగా కేంద్ర గృహ నిర్మాణ సంస్థను ఏర్పాటు చేయడానికి కేంద్ర మంత్రివర్గం ఆమోదించినట్టు తెలుస్తున్నది.

గృహ నిర్మాణ సంస్థకు మొత్తం 20 కోట్ల రూపాయలు పెట్టుబడి తొలి దశలో సమకూర్చడం జరుగుతుంది. దానిలో పది కోట్ల రూపాయలు కేంద్రం, మిగిలిన పది కోట్ల రూపాయలు ఋణంగాను సమకూర్చుతారు.

గృహ నిర్మాణ కార్యకలాపాలకు పెద్ద ఎత్తున ప్రోత్సాహం ఇవ్వడం ఈ సంస్థ ఏర్పాటు లక్ష్యం.

హైదరాబాద్‌లో గృహాలనిర్మాణం

ఈ సంస్థ బొంబాయి, మద్రాసు, ఢిల్లీ, కలకత్తాలో పదివేల గృహాలను నిర్మిస్తుంది.

హైదరాబాద్‌లో గృహ నిర్మాణాన్ని చేపట్టడం జరుగుతుంది. అయితే గృహాల సంఖ్య పదివేల కంటె తక్కువగా వుండవచ్చు.

ఫ్రెంచి నౌకాదళం విమాన ప్రమాదం

లొరియంట్, ఫిబ్రవరి 4— కొండకు ఢీ కొని ఫ్రెంచి నౌకాదళం విమానం కూలిపోయిన దుర్ఘటనలో 12 మంది మరణించారు.

అమరజీవి పొట్టి శ్రీరాములు హోమియోపతి మెడికల్ కాలేజి
5-1-116, గౌలిగూడా ఎదురుగా, హైదరాబాద్.
• G.O. Ms. No. 22 Health 6-1-1970 ద్వారా గుర్తించబడినది.
• గవర్నమెంటు హోమియోపతిక్ డిస్పెన్సరీ యిచ్చే 4 సంవత్సరముల పరిమితిగల డిప్లొమా (H.S.) ప్రోస్పెక్టస్ 2-00.
• అఖరు తేదీ : 30-2-1970.
డాక్టరు S. S. దాండే, M.P. & S., M.S., L.
ప్రిన్సిపాల్

మా తండ్రి
శ్రీ పోపూరి పున్నయ్యగారు
30-1-70 శుక్రవారం రోజున స్వర్గస్థులయినారు.
8-2-70 న విజయవాడ, గాంధీనగరంలో వారి పెద్దకుమారుడు శ్రీ పి. ఉమామహేశ్వరరావు (పట్టాభి)గారి గృహమందు పెద్దకర్మ జరుపబడును.
తెలియపర్చిన వారు,
శ్రీమతి పోపూరి లక్ష్మమ్మ,
కొల్లు శకుంతలాదేవి,
దమయంతీదేవి,
[illegible]ని అన్నపూర్ణ.
కుమార్తెలు.
విజయవాడ-3.
8-2-70.



1970 ఫిబ్రవరి 5 గురువారం
శ్రీ సౌమ్యనామ సంవత్సర పుష్య బ॥ చతుర్దశి
తదుపరి: సా॥ 4–30 ఉత్తరాషాఢ: సా॥ 3–15
వర్జ్యం: సా॥ 8–45 నుంచి 8–09 వరకు

* * *

1970 ఫిబ్రవరి 6 శుక్రవారం
శ్రీ సౌమ్యనామ సంవత్సర పుష్య అమావాస్య
అమావాస్య: సా॥ 12–43 శ్రవణం: సా॥ 12–13
వర్జ్యం: సా॥ 3–43 నుంచి 5–07 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసోమా జ్యోతిర్గమయ"

హాస్యాస్పదం

ఇండోర్ విశ్వవిద్యాలయంలో మొన్న రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి ఇంగ్లీషులో ప్రసంగిస్తుండగా విద్యార్థులు హిందీలో ప్రసంగించాలని అల్లరి చేశారట. వారిని రాష్ట్రపతి చాలా తీవ్రంగా మందలించవలసి వచ్చింది.

హిందీ విద్యార్థులకు ఇంగ్లీషుపట్ల గల అసహనాన్ని అర్థంచేసుకోవచ్చు. వారు యువకులు, వారిది ఉడుకురక్తం, వారికి తొందరపాటు కొంత సహజమేకావచ్చు. కాని, హిందీ, నాన్-హిందీ ప్రాంతాలలో కూడిన సువిశాల భారతదేశ పరిపాలనకు బాధ్యత వహించిన కేంద్ర ప్రభుత్వం ఇంగ్లీషుపట్ల చూపిస్తున్న అసహనాన్ని, హిందీని మొత్తం దేశంపై రుద్దాలని చూపిస్తున్న తొందరపాటును అర్థం చేసుకోవడం సాధ్యమా? ఇంగ్లీషుకు స్వస్తి చెప్పాలన్న తొందరలో అది దేశ ప్రజలకు చిరాకు, జుగుప్స కలిగించే పనులను కొన్నిటిని, హాస్యాస్పదమైన పనులను కొన్నిటిని చేస్తున్నది.

ఉదాహరణకు—కేంద్ర మంత్రిత్వశాఖల పేర్లను అది ఇంగ్లీషునుంచి హిందీకి మార్చిన పద్ధతిని చూడండి. నాన్ హిందీ ప్రజలకు ఆ హిందీ తర్జుమా పేర్లు తొందరగానే కాదు, ఆలస్యంగానైనా అర్థం కాగలవని చెప్పలేము. హిందీవారికైనా ఒక పట్టాన అర్థం కాగలవని చెప్పలేము.

ఈ అనుమానంతోనే కావచ్చు, కేంద్ర ప్రభుత్వం ఏయే ఇంగ్లీషు పేర్లను ఏయే హిందీ పేర్లుగా మార్చడం జరిగిందో తెలిపే నిఘంటువు నొకదాన్ని వివిధ మంత్రిత్వ శాఖలకు సప్లయిచేసిందట. కాని ప్రభుత్వంతో మంత్రిత్వ శాఖోద్యోగులకే కాదు, ప్రజలకు కూడా పని వుంటుంది గదా? ప్రజలకు కూడా ఆ నిఘంటువు ప్రతులను ప్రభుత్వం ఉచితంగా సప్లయి చేస్తుందా?

ఫుడ్, అగ్రికల్చర్, కమ్యూనిటీ డెవలప్‌మెంట్, అండ్ కోఆపరేషన్ మినిస్ట్రీని తెలుగులో మనం ఆహార, వ్యవసాయ, సమాజ వికాస, సహకార శాఖ అని వాడుతున్నాము. దీనికి హిందీ ఏమిటో తెలుసా? "ఖాద్య, కృషి, సాముదాయిక్ వికాస్ ఔర్ సహకారిత మంత్రాలయ!" మన ప్రబంధకవుల పదబంధాలను జ్ఞాపకం తెచ్చే ఈ దీర్ఘసమాసాన్ని ఒకసారి ఉచ్చరించేసరికి ఎంతటి వాడైనా ఒక గ్లాసెడు మంచినీళ్ళు పుచ్చుకోవలసిందే.

మన వివిధ ప్రాంతీయ భాషలు సంస్కృతం నుంచి ఎన్నో పదాలను స్వీకరించి వృద్ధి పొందిన మాట నిజమే. కాని, ప్రతి సంస్కృతపదం అన్ని ప్రాంతీయ భాషలలోను సమానార్థంతో వాడబడడం లేదు. హిందీలో ఒక అర్థంతో, తెలుగులో మరొక అర్థంతో ఉపయోగంలో వున్న సంస్కృత శబ్దాలెన్నో వున్నాయి. అయినప్పుడు హిందీ వారు తమ అర్థంలో సంస్కృత పదాలను ఇతరులపై రుద్దబూనడం సహింపదగినదా?

ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్, ఇంటర్నల్ ట్రేడ్, అండ్ కంపెనీ అఫైర్స్ మంత్రిత్వ శాఖకు హిందీ చూడండి: "ఔద్యోగిక్ వికాస్, ఆంత్రిక్ వ్యాపార్ ఔర్ కంపెనీ కార్య మంత్రాలయ". ఇందులో ఔద్యోగిక్ అంటే ఉద్యోగ సంబంధమైనదని, హిందీలో ఉద్యోగం అంటే ఇండస్ట్రీ కావచ్చు. కాని, తెలుగులో ఉద్యోగం అంటే ఇండస్ట్రీ అనే అర్థం లేనేలేదు. ఎంప్లాయ్‌మెంట్ అనేదానికి ఉద్యోగం అని మనం వాడుతున్నాము. ఇండస్ట్రీకి మనం వాడుతున్న మాట పరిశ్రమ. కాగా ఔద్యోగిక్ అనే మాట ఎవరికి అర్థం అవుతుంది? అలాగే మంత్రాలయం అంటే అదేదో మంత్రాలు చెప్పే ఆలయమని తెలుగువారు భ్రమపడగలరు: మంత్రిత్వశాఖ అని ఎవరికి అర్థం అవుతుంది?

కొన్ని ఇంగ్లీషు మాటలు దేశభాషలలోనికి యథాతథంగా వచ్చిచేరి ప్రజలనోళ్ళలో తడి నలిగి అలవాటై పోయాయి. వాటిని హిందీలోనికి తర్జుమా చేయడం మూర్ఖత్వమే కాగలదు. ఉదాహరణకు సెక్రటరీ అనేమాట బాగా వ్యవహారంలో వున్న మాట. దానికి కేంద్రప్రభుత్వం "సచివ" అని హిందీ మాటను తయారుచేసింది. సచివ అనేది నిజానికి సంస్కృత శబ్దం. దాని అర్థం అప్తే నిఘంటువు ప్రకారమైనా మంత్రి అని తప్ప మంత్రిగారి సెక్రటరీ అని ఎక్కడా లేదు. అయినప్పుడు దానికి సెక్రటరీ అని అర్థం చెప్పుకోవాలని కేంద్రప్రభుత్వం పురమాయించడంలో ఔచిత్యం ఏమిటి?

మరి కొన్ని హిందీ తర్జుమాలు చూడండి: ఇన్‌ఫర్మేషన్ అండ్ బ్రాడ్‌కాస్టింగ్‌కు "సూచన ప్రసారన్ ఔర్ తత సమాచార్ మంత్రాలయ". ఎటామిక్ ఎనర్జీకి "పరమాణు ఊర్జ విభాగ్" యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు "సంగ లోక్ సేవా ఆయోగ్". ఈ చివరి మాటను ఏ ప్రబుద్ధుడు కల్పించాడో నిజంగా హాస్యాస్పదమైంది. యూనియన్‌కు "సంగ", పబ్లిక్ సర్వీస్‌కు "లోక్ సేవ" ఈవిధంగా మక్కీకి మక్కీ తర్జుమాచేసి అది ఏదైనదీ తెలియకుండా చేశాడు.

ఇంతాచేసి మధ్య మధ్యలో కొన్ని ఇంగ్లీషు పదాలను అలాగే పుంచుతున్నారు. కంపెనీ అఫైర్స్‌కు "కంపనీ కార్య"; హెవీ ఇంజనీరింగ్‌కు "భారీ ఇంజనీరీ"—ఇత్యాది.

ఇటువంటి వెర్రి మొర్రి హిందీ తర్జుమాలవల్ల, వాటిని వివిధ ప్రాంతీయ భాషలలోనికి దించడంవల్ల మన భాషలు అభివృద్ధి కాకపోవడం అటుంచి భ్రష్టమైపోతాయి. తన హిందీ మౌఢ్యాన్ని మొత్తం దేశానికి పట్టించాలని కేంద్రం చూస్తున్నది. రైల్వేసిగ్నల్‌కు "ధూమశకట గమనాగమన సూచీ లంబకంబ తామ్రపట్టిక" వంటి అసహ్యానువాదాన్ని పోలినవాటిని దేశంపై రుద్దజూచే హిందీ దురభిమానాన్ని నాన్ హిందీ ప్రజలు ప్రతిఘటించడం అవసరం.

శ్రీ దినేష్‌సింగ్ ఖట్మండూ ఆగమనం

ఖట్మండు, ఫిబ్రవరి 4— రాజా మహేంద్ర ఆహ్వానం పురస్కరించుకొని నేపాల్‌లో అయిదు రోజులు పర్యటించడానికి భారత విదేశాంగ మంత్రి శ్రీ దినేష్ సింగ్ నేటి ఉదయం ఇక్కడకు వచ్చారు.

త్రిభువన్ విమానాశ్రయంలో విమానం మారిన తర్వాత శ్రీ దినేష్‌సింగ్ మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వి. పి. నాయక్, శ్రీమతి నాయక్‌లతో కలసి పువుల వేటకు బిట్వాన్ బయలుదేరారు. నేపాల్ రాజు ఆహ్వానాన్ని పురస్కరించుకొని నేపాల్‌లో ఎనిమిది రోజుల పర్యటనకు శ్రీ నాయక్ నిన్న ఇక్కడకు వచ్చారు.

అతిథులకు స్వాగతం చెప్పడానికి నేపాల్ రాజు ఈవరకే భరత్‌పూర్ వెళ్ళారు.

గుజరాత్ ప్రభుత్వం పతనానికి జనసంఘ్ యత్నం

రాజకోట, ఫిబ్రవరి 4—"గుజరాత్‌లోని నియంతృత్వ ప్రభుత్వాన్ని" పడగొట్టేందుకు వచ్చే బడ్జెట్ సమావేశంలో ఎట్టి తీర్మానం చేసినా తమ పార్టీ మద్దతు నివ్వగలదని గుజరాత్ జనసంఘ్ అధ్యక్షులు శ్రీ కానుభాయి పటేల్ నిన్న ఇక్కడ చెప్పారు.

విస్తృత కార్యక్రమం ప్రాతిపదికపై ప్రత్యామ్నాయ మిశ్రమ మంత్రివర్గం ఏర్పాటుచేసే విషయాన్ని పరిశీలిస్తారని ఆయన అన్నారు.

గత నెలలో న్యూఢిల్లీలోని సమావేశమైన తమ పార్టీ జాతీయ కార్యవర్గం గుజరాత్, మైసూరు రాష్ట్రాలకు ఈ లక్ష్యాన్ని నిర్దేశించిందని శ్రీ పటేల్ పత్రికలవారికి చెప్పారు.

అణ్వస్త్రవ్యాప్తి నిరోధక ఒప్పందంపై జపాన్ సంతకాలు

టోక్యో, ఫిబ్రవరి 4—అణ్వస్త్రవ్యాప్తి నిరోధక ఒప్పందంపై జపాన్ రాయబారి టుడునాన్ గావా నిన్న ఇక్కడ సంతకం చేశారు.

యాబదంబదు దాడికి గురైన జపాన్, అణ్వస్త్ర ఒప్పందంపై సంతకాలు చేసిన దేశాలలో 95 వది.

త్వరితగతిని ఆర్థికాభివృద్ధి సాధించే ప్రణాళికలు

రూపొందించాలని రాష్ట్రపతి శ్రీ గిరి సూచన

సాగర్ (మధ్యప్రదేశ్) ఫిబ్రవరి 4— విదేశీపాలన నుంచి స్వాతంత్ర్యం పొందడంలో ప్రధాన లక్ష్యం, లక్షలాది ప్రజల ఆర్థిక స్థితి ఉద్ధరణ అని, కాగా స్వాతంత్ర్య సమీపాప్తిన అనంతరం 22 సంవత్సరాల తర్వాత కూడా చెప్పుకుంటి ప్రజలకు కనీస జీవన ప్రమాణాలను కలుగజేయలేక పోయారని రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి నిన్న ఇక్కడ పేర్కొన్నారు.

సాగర్ పురపాలక సంఘం ఏర్పాటు చేసిన పౌర సన్మానసభలో రాష్ట్రపతి ప్రసంగిస్తూ, సమగ్ర ఉద్యోగ వసతిని త్వరితగతిన ఆర్థికాభివృద్ధిని చేకూర్చగల ప్రణాళికలను రూపొందించి అమలు జరపాలని, ప్రజలలో ఐక్యత, కృతనిశ్చయం, అకుంఠిత కృషి ఈ నాడు అత్యావశ్యకమని శ్రీ గిరి చెప్పారు.

డార్జిలింగ్ వద్ద పోలీసు దళంపై సాయుధ ముఠాదాడి: ఇరువురికి గాయాలు

డార్జిలింగ్, ఫిబ్రవరి 4— ఇక్కడకు 14 మైళ్ళ దూరానగల పూర్‌బజార్ వద్ద మారణాయుధాలతో వున్న గుంపు ఒకటి పోలీసు గస్తీ దళంపై మొన్న రాత్రి దాడి జరిపినట్టు నిన్న ఇక్కడకు అందిన వార్తలు తెలుపుతున్నాయి.

గూర్ఖాలీగ్, మార్క్సిస్టు పక్షాలకు చెందినట్టు చెప్పబడుతున్న రెండు వ్రత్యర్థి ముఠాలను చెదరగొట్టేందుకు ఈ గస్తీదళాన్ని పూర్‌బజార్‌కు పంపారు.

ఈ దాడిలో ఇద్దరు పోలీసు కానిస్టేబుల్స్ గాయపడినారు. పోలీసులు కొన్ని బాణాలను, విల్లులను స్వాధీనం చేసుకొని, ఒక వ్యక్తిని అరెస్టు చేశారు.

రక్షణ శాఖ ఉప మంత్రి శ్రీ ఎం. ఆర్. కృష్ణ మూడవ తేదీ ఉదయం భారత ఎలక్ట్రానిక్స్ సందర్శించినట్టు బెంగుళూరు వార్త.

సుస్థిరమైన ప్రత్యామ్నాయ ప్రభుత్వాల స్థాపన

లేనిదే ప్రస్తుత సమస్యలు తొలగించలేదని శ్రీ జయప్రకాష్ సూచన

ప్రతిపక్షం తోడ్పాటు, లేదా మిశ్రమ మంత్రివర్గం పల్లనే ఇందిర ప్రభుత్వం మనగలదని వివరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4—

దేశంలోని రాజకీయ జీవితంలో సుస్థిరతను నెలకొల్పడానికి మార్గాలను కనుగొనాలని సర్వోదయ నాయకులు శ్రీ జయప్రకాష్ నారాయణ్ నిన్న ఇక్కడ పేర్కొన్నారు.

ప్రసంగ వ్యవహారాల భారతీయ మండలి ఏర్పాటుచేసిన బహిరంగ సభలో శ్రీ జయప్రకాష్ నారాయణ్ ప్రసంగిస్తూ, సిద్ధాంత పరంకాని కాంగ్రెస్ చీలిక రాజకీయ విచ్ఛిత్తిని ప్రోత్సహించిందని చెప్పారు.

మెజారిటీ మద్దతులేని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి మిశ్రమ మంత్రివర్గం ఏర్పాటుచేయాలని, లేదా ప్రతిపక్షం తోడ్పాటులో వచ్చే జనరల్ ఎన్నికల వరకు కొనసాగవలసి వుంటుందని, కాని 1972 ఎన్నికల తర్వాత ఏ పార్టీ కూడా అధికారంలో పాలు పంచుకొనకుండా మద్దతు నివ్వదని ఆయన వివరించారు.

బీహారు కథ

1967 జనరల్ ఎన్నికల తర్వాత ఒక మధ్యంతర ఎన్నికలో, ఎనిమిది ప్రభుత్వాలు నడిచిన బీహారు కథ పునరావృతం కారాదని, హరియానా, ఉత్తర ప్రదేశ్, పశ్చిమ బెంగాల్ ప్రభుత్వాలుకూడా ఇట్టి క్లిష్ట పరిస్థితిని ఎదుర్కొంటున్నాయని ఆయన హెచ్చరించారు.

ప్రత్యామ్నాయ ప్రభుత్వాలు సుస్థిరత్వాన్ని సమకూర్చని పక్షంలో ప్రభుత్వాల పతనాలకు చర్యలు గైకొనరాదని, పార్టీ మార్పిడి అవాంఛనీయమని, ఇట్టి చర్యను అరికట్టేందుకు కానూనం రూపొందించాలని సర్వోదయ నాయకులు సూచించారు.

ఇండిపెండెంట్లకు ఎన్నికలలో అవకాశం ఇవ్వరాదు

పార్టీ ప్రాతిపదికపై జరిగే ఎన్నికలలో పోటీ చేయడానికి, ఎన్నికైనా పార్టీ అడుపులేని ఇండిపెండెంట్లను అనుమతించరాదని, ఓట్లు పార్టీకే గాని, వ్యక్తికి కాదని ఆయన అన్నారు.

పార్టీ ప్రాతిపదికలేని పౌర సంఘాలు

ప్రజలు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసే విషయంలో మార్గం చూపేందుకు పార్టీ ప్రాతిపదికలేని పౌరసంఘాలు ఏర్పడాలని, ఎన్నికలలో పోటీ చేయడానికి అభిలషించని వ్యక్తులు వాటిని ఏర్పాటు చేయవచ్చునని ఆయన సూచించారు.

మైసూరు, మహారాష్ట్ర సరిహద్దు సమస్య చండీఘర్ సమస్యల గురించి ప్రస్తావిస్తూ వీటిని రాజకీయ ప్రాతిపదికపై పరిష్కరించరాదని, పార్లమెంటు సభ్యులు, నిపుణులతో విస్పష్టిక సంఘాన్ని ఏర్పాటు చేసి పరిష్కరించాలని ఆయన చెప్పారు.

అభివృద్ధి

దేశఆర్థికాభివృద్ధి సార్వజనీనంతవరకు రాజకీయాలకు దూరంగా వుండాలని, వ్యవసాయ, పారిశ్రామికాభివృద్ధి కార్పొరేషన్లను నెలకొల్పడం ద్వారా దీనిని సాధించవచ్చునని, అయితే ఈ కార్పొరేషన్లు స్వతంత్ర ప్రతిపత్తికల్గి వుండాలని, వాటి భవిష్యత్తు రాష్ట్ర ప్రభుత్వాలలో సంభవించే మార్పులపై ఆధారపడి వుండరాదని ఆయన చెప్పారు.

"సిద్ధాంతాల విషయమై రాజీకి సమ్మతించము"

పి.ఎస్.పి. మహాసభలో ద్వివేది స్పష్టీకరణ

బరోడా, ఫిబ్రవరి 4—

ప్రజాస్వామిక సోషలిస్టు విధానాలను, అమలుపరచే సమస్యపై సహకారానికి అధికార కాంగ్రెసుతో చర్చలు జరపడానికిగాని, తమ పార్టీతో వెంటనే విలీనం కావాలన్న సంయుక్త సోషలిస్టు పార్టీ ప్రతిపాదనపై చర్చలు జరపడానికిగాని తమ పార్టీ ఎన్నడు సిద్ధాంతాలపై రాజీపడబోదని పి.ఎస్.పి. నాయకుడు శ్రీ ఎస్. ఎన్. ద్వివేది నేడు స్పష్టపరచారు.

పార్టీ దశమ వార్షిక జాతీయ మహాసభ ఇక్కడ జరుగుతున్నవి. జాతీయ కార్యవర్గం దేశ రాజకీయ పరిస్థితిపై చేసిన ముసాయిదా తీర్మానాన్ని ఆ సదస్సులో ఆయన ప్రతిపాదించారు.

కేవలం ఏకో ప్రభుత్వాన్ని కూలద్రోయడానికే ఇష్టంవచ్చినట్టు అన్ని పార్టీలతో పొత్తుపెట్టుకోవడం తమ విధానంగాని, లక్ష్యంగాని కాదని శ్రీ ద్వివేది వివరించారు.

నిజానికి సోషలిస్టు సంస్థగా చెప్పుకొనేది ఏదీ అటువంటి విధానాన్ని అనుసరించజాలదని ఆయన అన్నారు.

నాగారం గ్రామానికి విద్యుచ్ఛక్తి సప్లయి

శ్రీ జి. సంజీవరెడ్డిచే ప్రారంభోత్సవం

వరంగల్, ఫిబ్రవరి 4— కార్మికశాఖ మంత్రి శ్రీ జి. సంజీవరెడ్డి నాగారం గ్రామానికి విద్యుచ్ఛక్తి సరఫరాచేసే కార్యక్రమానికి ప్రారంభోత్సవం చేశారు. కానన సభ్యుడు శ్రీ పి. నర్సారెడ్డి సభకు అధ్యక్షత వహించారు.

శ్రీ కమాలుద్దీన్ అతిథులకు స్వాగతం చెప్పారు. శ్రీ కేశవరెడ్డి వందన సమర్పణ కావించారు.

కీన్యా ఉపాధ్యక్షునితో భారత పార్లమెంటరీ ప్రతినిధివర్గం భేటీ

నైరోబి, ఫిబ్రవరి 4— శ్రీ వి. బారువా నాయకత్వాన ఇక్కడ పర్యటన జరుపుతున్న ఇండియా పార్లమెంటరీ ప్రతినిధి వర్గం, కీన్యా వైస్ ప్రెసిడెంట్, హోమ్ వ్యవహారాల మంత్రి శ్రీ డేనియల్ అరప్ మోయ్‌ని నిన్న కలుసుకున్నారు.

ఇండియా ప్రతినిధివర్గం వెంట కీన్యాలోని భారత హైకమిషనర్ శ్రీ అవతార్ సింగ్ వున్నారు.

ఈ సందర్భంగా శ్రీ మోయ్ ప్రసంగిస్తూ ఆసియన్లను కీన్యా వెళ్ళగొడుతున్నదనివ్రత్తికలు అన్యాయంగా, నిర్హేతుకమైన ప్రచారం చేస్తున్నాయని ఆరోపించారు.

సోషలిజం సాధనకు సర్వోదయ సిద్ధాంతాల ప్రచారం

శ్రీ మురార్జీ దేశాయి సూచన

బంగాలూర్, ఫిబ్రవరి 4— తన పదవిని పటిష్టపరంచేసుకోనడానికి ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి కమ్యూనిస్టులతో పొత్తు కలిపారని మాజీ ఉపప్రధాని శ్రీ మురార్జీ దేశాయ్ ఆరోపించారు.

మహారాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ (ప్రతిపక్షం) అడ్‌హాక్ కమిటీ ప్రథమ సమావేశంలో శ్రీ దేశాయ్ ప్రసంగిస్తూ స్వర్గీయ జవహర్‌లాల్ నెహ్రూ సోషలిస్టు అయినప్పటికి, సోషలిస్టు కార్యక్రమం అమలులో తొందరపడలేదని, కాగా శ్రీమతి ఇందిరా గాంధి తొందరపాటుతో బ్యాంకులను జాతీయం చేశారని విమర్శించారు.

దేశంలో సోషలిం సాధనకు సర్వోదయ సిద్ధాంతాలను వ్యాప్తిచేయాలని ఆయన అభిప్రాయ పడ్డారు.

పార్టీలో క్రమశిక్షణను అమలు జరపవలసిన అవశ్యకతను వక్కాణిస్తూ, రాష్ట్ర పరిషత్ ఎన్నికలలో అధికార కాంగ్రెసు అభ్యర్థి ఓడిపోయినప్పుడు ప్రతిపక్ష అభ్యర్థి విజయోత్సవాలను ప్రధాని జరపారని శ్రీ మురార్జీ వ్యాఖ్యానించారు.

ప్రతిపక్ష కాంగ్రెస్ అభ్యర్థికి ఎన్నికల చిహ్నం నిరాకరణ

మిద్నపూర్ ఉప ఎన్నిక సందర్భంలో

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4— మిద్నపూర్ అసెంబ్లీ నియోజకవర్గంనుంచి రానున్న ఉప ఎన్నికలో పోటీ చేస్తున్న తమ పార్టీ అభ్యర్థికి కాంగ్రెస్ ఎన్నికల చిహ్నాన్ని (కాడి బోడ్డెద్దులు) రిటర్నింగ్ ఆఫీసర్ నిరాకరించడంపై పశ్చిమబెంగాల్ ప్రతిపక్ష కాంగ్రెస్ కమిటీ కోర్టులో పవాల్ చేయగలదు.

(కాంగ్రెస్ ఎన్నికల చిహ్నంపై కేసు విచారణను ఎన్నికల కమిషన్ ఈనెల 28 కి వాయిదావేసింది. కాగా ఈ ఉపఎన్నిక 22 వ తేదీన జరగనున్నది.)

త్వరలో తేజ్‌పూర్, లెహ్రా నియోజకవర్గాల నుంచి రాష్ట్ర అసెంబ్లీకి జరిగే ఉప ఎన్నికలలో తమపార్టీ అభ్యర్థులకు ఎన్నికల చిహ్నాన్ని నిరాకరించి నట్టయితే అస్సాం, పంజాబ్ అడ్‌హాక్ కమిటీలు కూడా ఇదే విధమైన చర్య తీసుకొనవచ్చు.

తేజపూర్ ఉప ఎన్నిక

ఇద్దరు కాంగ్రెసు అభ్యర్థులలో సహా నల్గురు నామినేషన్‌లు

గౌహతి, ఫిబ్రవరి 4 అస్సాం అసెంబ్లీకి తేజ్‌పూర్ నియోజకవర్గం నుంచి జరగనున్న ఉప ఎన్నికకు నల్గురు అభ్యర్థులు నామినేషన్‌లు దాఖలు చేశారు.

వారిలో అస్సాం ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడు శ్రీ బి.సి. భగవతి, ప్రతిపక్ష కాంగ్రెసు బలపరస్తున్న శ్రీ అబిద్ కలికాలు వున్నారు.

శ్రీకలితా ఇండిపెండెంట్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలుచేసినట్టు అధికారిత్యా ప్రకటించారు. కాని, ఆయన ప్రతిపక్ష కాంగ్రెసు అభ్యర్థి కాగలరని అడ్‌హాక్ కమిటీ కన్వీనర్ శ్రీ సి. ఎస్. జజిరివా చెప్పారు.

రస్సెల్ మృతికి బెంగాల్ అసెంబ్లీ వాయిదా

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4—రస్సెల్ మృతి పట్ల పశ్చిమ బెంగాల్ శాసనసభ నిన్న వాయిదా పడింది. ఇది అసాధారణమైనదని.

సభను వాయిదా వేయాలని మార్క్సిస్టు సభ్యుడు ప్రతిపాదించగా, పక్ష నాయకుడు శ్రీ సిద్ధార్థ శంకరరే సమర్థించారు.

అంతర్జాతీయ గాంధి సదస్సు సంతాపం

ఇక్కడ నిన్న ప్రారంభమైన అంతర్జాతీయ గాంధి సదస్సు రస్సెల్ మృతికి సంతాపంగా రెండు నిముషాలు మౌనం పాటించింది.

నోబెల్ బహుమాన గ్రహీత శ్రీ నార్మన్ బోర్లాగ్ తన ఉపన్యాసాన్ని రస్సెల్‌కు నివాళులర్పించుతూ ప్రారంభించారు.

ఫెర్నాండెజ్ సంతాపం

రస్సెల్ మృతితో ప్రపంచం ఒక శాంతికాముకుడు, వేదాంతిని మాత్రమే కాక వ్యక్తి స్వాతంత్ర్య హక్కులకోసం పోరాడిన గొప్ప వీరుని కూడా కోల్పోయిందని ఎస్.ఎస్.పి. ప్రధానకార్యదర్శి శ్రీ జార్జి ఫెర్నాండెజ్ నిన్న ఒక ప్రకటనలో సంతాపంవెలిబుచ్చారు.

సిండికేట్‌తో మార్క్సిస్టుల పొత్తు

శ్రీ సుందరయ్య ఖండన

కలకత్తా, ఫిబ్రవరి 4— ప్రతిపక్ష కాంగ్రెసు నాయకుడు డాక్టర్ రామ్‌సుభగ్ సింగ్‌ను గత వారంలో ఢిల్లీలో కానుకలు కుసుకున్నట్టు వచ్చిన వార్తలను మార్క్సిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ సుందరయ్య మొన్న ఖండించారు. అదే విధంగా పశ్చిమ బెంగాల్ ఉప ముఖ్యమంత్రి శ్రీ జ్యోతిబసు ఢిల్లీలో శ్రీ దినేష్‌సింగ్‌ను కలుసుకున్నారన్న వార్తను కూడా ఆయన ఖండించారు.

తాను కాని, ఇద్దరం కలిసికాని డాక్టర్ రామ్‌సుభగ్‌సింగ్‌నుకాని, ఇతర సిండికేట్ నాయకులనుకాని ఢిల్లీలోకాని, మరొకచోటకాని కలుసుకున్నామనడం పూర్తిగా పొరపాటని శ్రీ సుందరయ్య మొన్న చేసిన ఒక ప్రకటనలో తెలియజేశారు.

సిండికేట్‌వల్ల పార్టీ దృక్పథం ఏమిటో తమ పార్టీ తీర్మానాలలో స్పష్టంచేయడం జరిగిందని, అయిదు రోజుల క్రితం ప్రధాన మంత్రికి వ్రాసిన లేఖలో కూడా అది స్పష్టం చేయడం జరిగిందని ఆయన తెలియజేశారు.

ఇందిరా కాంగ్రెస్‌కాని, మినిఫ్రంట్ గ్రూపులుకాని తమ పార్టీని వేటుచేసి, నాశనం చేయడానికి ప్రయత్నిస్తే సిండికేట్ విధానాన్ని వాడు కొనసాగించినట్టు మాత్రమే అవుతుందని శ్రీ సుందరయ్య ఆ ప్రకటనలో హెచ్చరించారు. ప్రజాస్వామిక శక్తుల తోడ్పాటులో తమ పార్టీని రక్షించుకోగలమన్న విశ్వాసం తమకువుందని ఆయన తెలియజేశారు.

శ్రీ సుందర్‌చే ఖండన

మార్క్సిస్టులను మినహాయించి తమ ఫ్రంట్ ఏర్పాటుచేసే ప్రయత్నాన్ని చేసే విషయం గురించి మార్క్సిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శితో చర్చలు జరపడానికి శ్రీ హెచ్. ధారాసు తాను సంప్రదించినట్టు కొన్ని పత్రికలలో వచ్చిన వార్తను పశ్చిమ బెంగాల్ ప్రతిపక్ష కాంగ్రెస్ అధ్యక్షుడు డాక్టర్ ప్రఫుల్లచంద్ర సుందర్ మొన్న ఖండించారు.

ఆ వార్త దురుద్దేశంతో కూడుకున్నదని, వాస్తవమైనది కాదని ఆయన తెలియజేశారు.

ఇంపీరియల్ టుబాకో కంపెనీ సిగరెట్లు

ఉత్తమ బహుమతులు

ప్రపంచ పోటీలో

మద్రాస్, ఫిబ్రవరి 4—1969లో పొగాకు, పొగాకు ఉత్పత్తుల విభాగం బెల్జియంలోని బ్రస్సెల్స్ వద్ద జరిగిన ప్రపంచ పోటీలో ఇండియాకు చెందిన ఇంపీరియల్ టుబాకో కంపెనీ తయారు చేసిన పలుగు రకాల సిగరెట్లకు ఉత్తమ బహుమతులు లభించినట్టు తెలియవచ్చింది.

మూడు సంవత్సరాల క్రితం జరిగిన అంతర్జాతీయ పోటీలలో, స్వర్ణపతకం పొందినట్టి, ప్రస్తుత స్థాయి ఇండియా సిగరెట్టుగా పేరుపొందినట్టి, ఇంపీరియల్ టుబాకో కంపెనీ "ఇండియా కింగ్" సిగరెట్టు ఈసారికూడా ఫిలర్ టిప్ "సిల్వర్" వర్గంలో స్వర్ణపతకం లభించింది.

ఇదే సంస్థ తయారు చేసిన ఆర్చర్ ఫిల్టర్ టిప్, సిల్లా ఫిల్టర్ సిగరెట్లకు కూడా "ఫిల్టర్ టిప్ నేషనల్" (యూరోపియన్)వర్గంలో రజత పతకాలు లభించాయి. ఐ.టి.సి. సంస్థకు చెందిన మరొక సిగరెట్టు "ప్లైయిన్ సిగరెట్స్ నేషనల్" (యూరోపియన్)వర్గంలో కాంస్య పతకం పొందినది.

అమదాలవలస, ఫిబ్రవరి 4—అమదాలవలసకు చెందిన హరిజనవాడలో హరిజన దినోత్సవం పురస్కరించుకొని ప్రసంగం, పారితోషిక పంపిణీ, వస్త్రదానం, పారితోషిక పంపిణీ ఇచ్చారు. బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ శ్రీ రామమూర్తి సభకు అధ్యక్షత వహించారు. హరిజనులకు వస్త్రదానం చేసి కోళ్ళ పెంపకం కేంద్రాన్ని, పశువుల పాకను ప్రారంభించారు. దానికి అప్పటికప్పుడు ఇచ్చిన పశువుల సమితి అధికారులు వాగ్దానాలు చేశారు.

బీహార్‌లో కాంగ్రెసు నాయకత్వాన ప్రభుత్వం

శ్రీ దరోగాప్రసాద్‌రాయ్ విశ్వాసం

పాట్నా, ఫిబ్రవరి 4—బీహార్‌లో మంత్రివర్గాన్ని ఏర్పాటు చేయగలమన్న విశ్వాసం ఇప్పుడు తమ పార్టీకి కలదని బీహార్ కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ నాయకుడు శ్రీ దరోగా ప్రసాద్ రాయ్ నేడిక్కడ చెప్పారు.

ప్రభుత్వ కనీస కార్యక్రమాన్ని రూపొందించే నిమిత్తం ఇతర రాజకీయ పక్షాలతో సంప్రతింపులు కొనసాగింపగలనని ఆయన అన్నారు.

మంత్రి వర్గం ఏర్పాటు చేయడంలో శ్రీ దరోగా ప్రసాద్ రాయ్‌ని బలపరచాలని బరోడాలో సమావేశమైన పి. ఎస్. పి. జాతీయ కార్యవర్గం నిన్న నిర్ణయించింది.

మంత్రి వర్గం ఏర్పాటు విషయమై నిన్న కాను కమ్యూనిస్టు పార్టీ, డి.కె.డి. సోషలిస్టులు, జార్ఖండ్, హర్‌ఖండ్ పార్టీల నాయకులతో చర్చలు జరిపినట్టు శ్రీ రాయ్ పత్రికలవారితో చెప్పారు.

పాట్నా పత్రికలలో వార్తలు: రాజ్‌భవన్ ఖండన

బీహార్‌లో రాష్ట్రపతిపాలన గడువు పెంచాలని, రాష్ట్ర అసెంబ్లీని రద్దుచేయాలని గవర్నర్ శ్రీనిత్యానందకనుంగో కేంద్ర ప్రభుత్వాన్ని కోరినట్టు పాట్నాలోని కొన్ని పత్రికలలో వచ్చిన వార్తలను ఖండిస్తూ, రాజభవన్ నేటిఉదయం ఒక ప్రకటన విడుదలచేసింది.

ఆ వార్త పూర్తిగా అవాస్తవమైనదని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

రాజ్యసభ సభ్యత్వానికి అధికార కాంగ్రెసు సభ్యుని రాజీనామా

చండీఘర్‌పై కేంద్రం నిర్ణయానికి నిరసనగా

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4—హరియానాకు చెందిన అధికార కాంగ్రెసు ఎంపి శ్రీ రిజాక్‌రామ్ నేడు చండీఘర్ సమస్యపై తన రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేశారు.

తాను తన రాజీనామాను రాజ్యసభ అధ్యక్షునికి పంపుతున్నట్టు ఆయన నేడొక ప్రకటనలో పేర్కొన్నారు.

హరియాన ముఖ్యమంత్రి శ్రీ బన్సీలాల్ రాష్ట్రానికి సంపూర్ణమైన నాయకత్వం ఇవ్వడానికి బదులు హరియానా ప్రజలను మోసం చేశారని ఆయన ఆరోపించారు.

చండీఘర్ సమస్యపై నిర్ణయంలో శ్రీబన్సీలాల్ కేంద్ర ప్రభుత్వంత

ప్రజలను వంచిస్తున్న ఫ్రంట్ ప్రభుత్వాలు

పి.ఎస్.పి. మహాసభలో శ్రీ గోరే విమర్శ

బరోలా, ఫిబ్రవరి 4

యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వాలు వాటి పార్టీలు ఇండియాలో ప్రజలను వంచన చేస్తున్నాయని పి. ఎస్. పి. నాయకుడు శ్రీ ఎస్. జి. గోరే నిన్న ఇక్కడ పార్టీ జాతీయ మహాసభల అధ్యక్షోపన్యాసంలో విమర్శించారు.

యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వాలను, వాటి పార్టీలను దుయ్యబడుతూ ఇటువంటి అసహ్యకరమైన రాజకీయాలు నడిపేటందులు మన పార్టీలను రద్దుచేసుకొని, తమకు నచ్చిన పదవులు, అధికారంకన్నా మరేమీ విలువైనవి లేవని బహిరంగంగా ఒప్పుకోవడంకన్నా నికాయతి' అయినది మరొకటి లేదన్నారు.

పశ్చిమ బెంగాల్‌లో యునైటెడ్‌ఫ్రంట్ ప్రభుత్వాన్ని సిపిఐ, జనసంఘం, స్వతంత్ర, ఎస్. ఎస్. పి.లతో కలిసి ఏర్పరచే యునైటెడ్ ఫ్రంట్ గురించి శ్రీ గోరే వ్యాఖ్యానించారు.

"అధికారానికి ఎగబడుతూ ... శక్తి కలదో ... తున్నవి. లేకపోతే ... బెంగాల్‌లో గౌరవనీయులు, ... అజయ్ ముఖర్జీవంటి ... లయంలోనే పెట్టుకొని ... వరకే పరిగణించబడి ... పరిత్యజించవలసిన ... మైన ఆకర్షణ ... చూపు ... తన నవివాహ ... లైన గుణమిక ... గుగా పేదలని ... చ్చింది".

హిందుత్వ ... కూడా ... కావాలి

"భారతీయీకరణం ... భారతదేశం ... జాతి అన్నభావం ... చేయడమే అవి ... ప్రాయమైతే హిందు ... మహా దేశంలోని అన్ని జాతులను ... చేయాలని పి. ఎస్. పి. చైర్మన్ ... జి. గోరే నిన్న ... ఇక్కడి అన్నారు. ... పార్టీ తరమ ... దగ్గు ప్రారంభోపన్యాసం చేస్తూ ... న్నారు:

"భారతదేశం ... పునరుద్ధరించడానికి ... స్వతంత్రంగా ... గాని, బలహీనంగా ... తీయం ... పొందడానికి ... పరిణితి పొందాలన్నది నువ్విదం ... సత్యం."

నడిసముద్రంలో ... మధ్య బెంగాలు ... దుతూ, నౌకలకు ... దీపంవంటిది తమ వాళ్ళ ... గోరే అన్నారు.

రానున్న అసి ... తులో అభ్యుదయం. ప్రజాస్వా ... శక్తియుతమైన జీవిత విధానం కా ... వాదించే బలీయమైన శక్తి ... వ్యవహరించవలసి వస్తుందని ... తన అధ్యక్షోపన్యాసంలో చెప్పా ...

పార్టీ సమస్య ... మొట్టమొదటి పారిగా జరుగుతు ... నలాలైన కార్యవన్ మైదానంలో ... ఈ బలం జరుగుతున్నాయి. ఈ ప్రయత్నాలు "సమాజ వాదినర్" అని పేరు ...

సంప్రదింపులు

ఈ సభకు జనతా పార్టీ, ఇటాలియన్ పార్టీ, జర్మన్ ... డెమొక్రాటిక్ పార్టీ, కొలంబియా ... డెమొక్రాటిక్ యాక్షన్‌పార్టీ, ... సోవియట్పార్టీ, న్యూజిలెండ్ లేబర్‌పార్టీ, ... గవూర్ పీపుల్స్ యాక్షన్ పార్టీ ... ప్రతినిధులు ... దేశాలనుంచి వచ్చాయి.

పార్టీ పదస్సు ప్రారంభానికి ముందునగా తొలుత పిఎస్.పి. జాతీయ చైర్మన్ శ్రీ ఎస్. జి. గోరే ... అధ్యక్షుడు "సమాజవాది జిందాబాద్" ... నినాదాలు మిన్నుముట్టాయి.

సభ్యులలో పార్టీ ప్రముఖులను ఆహ్వానిస్తూ పి.యస్. ... శాఖ చైర్మన్ శ్రీ నాథ్వార్ ... కార్యదర్శి ... పరిస్థితి విధానాలను విమర్శించారు.

శ్రీ మిరాజ్‌కర్‌పై క్రమశిక్షణాచర్య

మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ యోచన

కలకత్తా, ఫిబ్రవరి 4 — పార్టీ నిర్ణయాన్ని ఉల్లంఘించి గుంటూరులో జరిగిన ఎ. ఐ. టి. యు. సి. మహాసభకు హాజరైనందుకు శ్రీ మిరాజ్‌కర్‌పై క్రమశిక్షణ చర్య గైకొనాలని మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ సంకల్పించినట్టు పార్టీ వర్గాలవారు చెప్పారు.

అయితే ఆ క్రమశిక్షణచర్య ఏ రూపంలో వుండాలన్న విషయాన్ని ప్రస్తుతం సమావేశమౌతున్న పార్టీ కేంద్రసంఘం నిర్ణయిస్తుంది.

ప్రధాన కార్యదర్శి శ్రీ డాంగేతో విభేదాల కారణంగా తాను వర్కింగ్ కమిటీ సమావేశాలకు హాజరుకాబోనని కొంతకాలం క్రితం ఎ. ఐ. టి. యు. సి. కి శ్రీ మిరాజ్‌కర్ వ్రాశారని ఆ వారం చెప్పారు. అయితే ఆయన ఇటీవల మాస్కో వెళ్ళి వచ్చిన తరువాత మనసు మార్చుకొన్నారు.

పశ్చిమ బెంగాల్ మంత్రివర్గంలో మరొక మార్క్సిస్టుసభ్యుని చేరిక

కలకత్తా, ఫిబ్రవరి 4—పశ్చిమ బెంగాల్ లక్ష్యసంఘటన మంత్రివర్గంలో పద్నుగురుగా మార్క్సిస్టు ఎం.ఎల్.ఎ. మహమ్మద్ అమిన్ చేత నేటి ఉదయం రాజ్‌భవన్‌వద్ద గవర్నర్ శ్రీ ఎస్. ఎస్. ధావన్ ప్రమాణ స్వీకారం చేయించారు.

శ్రీ అమిన్ చేరడంతో లక్ష్యసంఘటన మంత్రివర్గం సంఖ్య 23 కి పెరిగింది.

వర్కింగ్ జర్నలిస్టు అయిన శ్రీ అమిన్ హోమ్ (రవాణా) మంత్రిత్వ శాఖను నిర్వహిస్తారు.

పశ్చిమ బెంగాల్‌లో అరాచక పరిస్థితి

అసెంబ్లీలో బంగ్లా కాంగ్రెసు సభ్యుని విమర్శ

కలకత్తా, ఫిబ్రవరి 4— పశ్చిమ బెంగాల్‌లో శాంతి భద్రతల పరిస్థితి క్షీణించడానికి మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీదే బాధ్యత అని బంగ్లా కాంగ్రెసు. అధికార కాంగ్రెసు సభ్యులు నిన్న రాత్రి అసెంబ్లీలో విమర్శించారు

గవర్నర్ ప్రసంగంపై రెండవ రోజు చర్చ సందర్భంలో శ్రీ గంగాపాల్ కోనార్ (బంగ్లాకాంగ్రెసు) మాట్లాడుతూ పార్టీలమధ్య సంఘర్షణలను మార్క్సిస్టులు ప్రోత్సహిస్తున్నారని, అది యునైటెడ్ ఫ్రంట్‌ల సమైక్యత విచ్ఛిత్తికి దారితీస్తున్నదని విమర్శించారు.

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4— అణుశక్తి శాఖ పార్లమెంటు సంప్రతింపుల సంఘం సభ్యుల అభ్యర్థన మేరకు చిన్న తరహా అణ్వస్త్రాల ఉత్పత్తికిసంబంధించిన అర్థిక, భద్రత అంశాలను వివరించే సమాచారాన్ని సిద్ధం చేయడానికి అణు శక్తిశాఖ సమ్మతించింది.

ప్రెస్ ఇన్‌ఫర్‌మేషన్ బ్యూరో ప్రచురిస్తున్న గోడ పత్రికను కుతూహలంతో చూస్తున్న ఢిల్లీ సమీప గ్రామ పౌరులు.

"హిందీ నిర్బంధ బోధనను విరమించాలి"

ప్రఖ్యాత హిందీ రచయిత, జర్నలిస్టు శ్రీ బనారసిదాస్ చతుర్వేది సూచన

ఇంగ్లీషుభాషను ప్రోత్సహించాలని ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4—

నిర్బంధంగా హిందీని బోధించాలన్న ప్రతిపాదనను సంపూర్తిగా విరమించాలని ప్రఖ్యాత హిందీ రచయిత, జర్నలిస్టు శ్రీ బనారసీ దాస్ చతుర్వేది నిన్న ఇక్కడ సూచించారు.

ముఖ్యంగా తమిళనాడు. పశ్చిమ బెంగాల్ ప్రజలపై హిందీని బలవంతంగా రుద్దే యోచన ఏమాత్రం లేదని సూత్రప్రాయంగా వారికి హామీ ఇవ్వాలని ఆయన పేర్కొన్నారు.

తన 78 వ జన్మదినోత్సవం సందర్భంగా నిన్న సాయంత్రం ఏర్పాటుచేసిన అభినందన సభలో శ్రీ చతుర్వేది ప్రసంగిస్తూ, హిందీ మాట్లాడే ప్రజలు హిందీ ప్రచార కార్యక్రమాన్ని ఏకమొత్తంగా విరమించాలని, ఈ విషయంలో ఏమి చేయాలో తదితర భాషాప్రజలకే వదిలి వేయాలని చెప్పారు.

సభకు అధ్యక్షత వహించిన ఉపరాష్ట్రపతి ఒక సంస్మరణ సంచికను శ్రీ చతుర్వేదికి బహూకరించారు. ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ డాక్టర్ ఎ. ఎన్. ఝా ముఖ్య అతిథిగా హాజరైనారు.

హిందీ సాహిత్యానికి, పత్రికా రచనకు అయిదు దశాబ్దాల పైగా గణనీయమైన సేవ చేసిన శ్రీ చతుర్వేదికి శ్రీయుతులు సభక్, డాక్టర్ ఝా, ఢిల్లీ మేయర్ శ్రీ హన్సరాజ్ గుప్తా, పెక్కుమంది గొప్ప హిందీ సాహిత్యకారులు, కవులు ప్రేమపూర్వకమైన అభినందనలు తెలియజేశారు.

ఇంగ్లీషును అధ్యయనం చేసేవారిని ప్రోత్సహించాలి

శ్రీ చతుర్వేది తమ ప్రసంగాన్ని కొనసాగిస్తూ, ఇంగ్లీషు బోధనను చూపుతున్న అసహనతను గురించి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఇంగ్లీషును, తదితర విదేశ భాషలను అధ్యయనం చేసేవారిని ప్రోత్సహించాలని, అంతర్జాతీయ పరిస్థితుల అవగాహనకు దోహదం చేస్తున్న ఈ భాషలను త్రోసిరాజనరాదని ఆయన ఉద్బోధించారు.

అన్ని జాతీయ భాషలు, ముఖ్యమైన ప్రాంతీయ భాషల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం సమానంగా ఆర్థిక సహాయం చేయాలని ఆయన సూచించారు.

పశ్చిమ ఐరోపాకు లక్ష టన్నుల మాంగనీస్

అమ్మకానికి ఏర్పాటు జరిగినట్టు ఖనిజాల వాణిజ్య సంస్థ చైర్మన్ వెల్లడి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4— పశ్చిమ ఐరోపాకు దాదాపు ఒక లక్ష టన్నుల మాంగనీస్‌ను అమ్మడానికి ఏర్పాట్లు పూర్తిఅయ్యాయని ఖనిజాలు, లోహాలు వాణిజ్య సంస్థ చైర్మన్ శ్రీ ఆర్.ఆర్. భాల్ మొన్న తెలియజేశారు.

ఖనిజాల ఎగుమతి సలహాసంఘం 16 వ సమావేశంలో మాట్లాడుతూ, ఈ ఏర్పాట్లు వల్ల, పేరుకుపోయిన నిలవలను చాలవరకు తగ్గించడానికి కార్పొరేషన్‌కు వీలుకలుగుతుందని ఆయన చెప్పారు.

దీనికి లోడుగా, వస్తు మార్పిడి పద్ధతిలో చేసుకున్న ఎనిమిది ఒప్పందాలను ప్రభుత్వం ఆమోదించిందని, ఇటీవలికాలంలో అమ్మడం కష్టమైన మేలురకం మాంగనీసును ఎగుమతి చేయడానికి ఈ ఒప్పందాలు తోడ్పడతాయని ఆయన కమిటీకి తెలియజేశారు.

ఆ ఒప్పందాలు ఇయ్యవదం కావడానికి అన్నివిధాల ప్రయత్నించడం జరుగుతుందని శ్రీ భాల్ చెప్పారు.

హరియానాలో పరిస్థితి మరింత మెరుగుదల

చండీఘర్, ఫిబ్రవరి 4 — హరియానాలో పరిస్థితి నేడు మరింత మెరుగుపడినట్టు నేటి ఉదయం అధికార రీత్యా ప్రకటించారు.

రాష్ట్రంలో ఎక్కువ భాగం బస్సులు, రైళ్ళు మామూలుగా నడుస్తున్నవి. దుకాణాలను తెరచారు. అయితే విద్యాసంస్థలలో ఎక్కువ భాగం నేడు కూడా మూసివున్నాయి.

కురుక్షేత్ర వద్ద గతరాత్రి మామూలు దుస్తులలో వున్న ఒక అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్‌పై దాడిచేసి కొట్టారు. ఈ సందర్భంలో కొంతమంది విద్యార్థులపై కేసు నమోదు చేశారు.

చండీఘర్‌పై కేంద్ర ప్రభుత్వం నిర్ణయాన్ని ప్రకటించిన తర్వాత ఇప్పటి వరకు రాష్ట్రంలో మొత్తం 1100 మందిని అరెస్టు చేశారు.

మాజీ సంస్థానాధీశుల ప్రివీ పర్సుల రద్దు

పార్లమెంటు బడ్జెట్టు సమావేశంలో బిల్లు ప్రతిపాదన

ఇండోర్, ఫిబ్రవరి 4—మాజీ సంస్థానాధీశుల ప్రివీ పర్సులను, ప్రత్యేక సౌకర్యాలను రద్దు చేయడానికి ఉద్దేశించిన బిల్లును పార్లమెంట్ బడ్జెట్టు సమావేశంలో ప్రతిపాదించనున్నట్టు హోం శాఖ స్టేట్ మంత్రి శ్రీ విద్యాచరణ్ శుక్లా తెలియచేశారు.

ఆ బిల్లులో చేర్చవలసిన అంశాలను ప్రభుత్వం రూపొందిస్తున్నదని ఆయన నిన్న ఇక్కడ పత్రికలవారితో చెప్పారు.

మాజీ సంస్థానాధీశులతో సంప్రతింపులు కొనసాగించాలని ప్రభుత్వం సంకల్పిస్తున్నదా? అని ప్రశ్నించగా చర్చలకు ప్రభుత్వం ఎప్పుడూ సిద్ధమేనని, వారితో చర్చలు జరపడానికి ఇంకా అవకాశాలు కలవని శ్రీ శుక్లా సమాధానం చెప్పారు.

రేవు కార్మికుల కనీస వేతనాలు

త్రైపాక్షిక సమావేశంలో ఆమోదం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4— విశాఖపట్నం రేవులో సాధారణ కార్మికునికి కనీస వేతనం నెలకు రు. 187 రూపాయలు వుండాలని రేవు కార్మికుల కేంద్ర కనీస వేతన సంఘం సిఫారసులపై జరిగిన త్రైపాక్షిక సమావేశంలో నిర్ణయించారు.

బొంబాయి, మద్రాసు, కలకత్తా రేవులలో కనీస వేతనం 202 రూపాయలుగా వుంటుంది.

వేతన నిర్ణయ సంఘం సిఫారసులలో హెచ్చుభాగాన్ని త్రైపాక్షిక సమావేశం ఆమోదించింది

త్రైపాక్షిక సమావేశానికి కేంద్ర ఆహార శాఖ మంత్రి శ్రీ జగజీవన్‌రామ్ అధ్యక్షత వహించారు. కేంద్రరవాణా వాణిజ్య నౌకాయాన శాఖ మంత్రి శ్రీ కె. రఘురామయ్య, కార్మిక సంఘాల ప్రతినిధులు కూడా హాజరయ్యారు.

రష్యా, జర్మనీల మధ్య నిర్యుద్ధ సంధి

అవకాశాలను గురించి మాస్కోలో రెండు దేశాల మంత్రులచర్చలు

మాస్కో, ఫిబ్రవరి 4— పశ్చిమ జర్మనీ విదేశాంగ మంత్రి ఎగాన్‌బర్ నిన్న ఇక్కడ సోవియట్ విదేశాంగ మంత్రి ఆండ్రీగ్రోమికోతో రెండుదేశాలు నిర్యుద్ధ సంధి చేసుకొనడానికి గల అవకాశాలను గురించి రెండవ దఫా చర్చలు జరిపినట్టు జర్మన్ దౌత్య ప్రతినిధి చెప్పారు.

ఇరుగు పొరుగు కమ్యూనిస్టు దేశాలతో సంబంధాలను పెరుగుపరచుకోవాలన్న పశ్చిమ్ జ్రాంట్ మిశ్రమ ప్రభుత్వం విధానం దృష్ట్యా ఈ చర్చలు ప్రారంభమైనవి.

గత శుక్రవారంనాడు మొదటిసారిగా ఈ విషయమై చర్చలు జరిపారు.

వియత్నాం ఉగాది సందర్భంలో యుద్ధ విరమణ

సైగాన్ ప్రకటన

సైగాన్, ఫిబ్రవరి 4— వచ్చే 5వ తేదీ సాయంత్రం 6 గంటల నుంచి నూతన సంవత్సరం సందర్భంగా 24 గంటలపాటు దక్షిణ వియత్నాం ప్రభుత్వం యుద్ధ విరమణను ప్రకటించింది.

ఈ యుద్ధ విరమణకు అమెరికా సైనికాధికారులు అంగీకరించారు.

వచ్చే 5వ తేదీ ఉదయం ఏడు గంటల నుంచి నూతన సంవత్సరాది సందర్భంగా నాలుగు రోజులపాటు తమ దళాలు యుద్ధ విరమణ చేస్తాయని జూలీయస్ విమ్ విక్తి సంఘటన ఇంతకు ముందు ప్రకటించింది.

స్పీకరు దృష్టిని ఆకర్షించడానికి కొత్త పద్ధతి

మైసూరు అసెంబ్లీలో ఒక సభ్యుడు సీటుపై ఎక్కిన ఉదంతం

బెంగుళూరు, ఫిబ్రవరి 4— మైసూరు అసెంబ్లీలో వెనుక వరసలో కూర్చున్న ఒక సభ్యుడు స్పీకరు దృష్టిని ఆకర్షించడానికి నిన్న ఒక పద్ధతి కనిపెట్టాడు.

స్పీకరు తనను త్వరగా చూడడానికి వీలుగా ఆయన తన సీటు పై నిలుచున్నారు.

స్పీకరు వెనుకవరుసలో కూర్చున్న వారిని పెద్దగా వటించుకోవుకనుక ఆయన దృష్టిని ఆకర్షించడానికి తాను అలా చేసినట్టు శ్రీ ఫీమన్నుఖాన్‌ద్వే వివరించారు.

స్పీకరు సభ్యుని ప్రవర్తనను విమర్శించి ఆ చర్యకు విచారం వ్యక్తపరచాలని కోరారు.

సభ్యుడు తమ విచారం వెల్లడిస్తూ మాట్లాడారు.

ఇండియాలో పరిశ్రమలకు అమెరికా పెట్టుబడులు

ఉభయదేశాల వాణిజ్య చర్చలో అవకాశం కన్పించిందంటున్న మంత్రి శ్రీ భగత్ వెల్లడి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4—

అమెరికాకు కార్మికుల అవసరం ఎక్కువగా వుండే వారిశ్రామికోత్పత్తుల కొరతవుంది. దీనిని తీర్చడానికిగాను ఇండియాలో ఎగుమతి ప్రధానమైన పరిశ్రమలకు అమెరికా పెట్టుబడులు పెడుతుంది.

భారత విదేశ వాణిజ్య మంత్రి శ్రీ బి. ఆర్. భగత్ ఉన్నతాధికార వాణిజ్య ప్రతినిధివర్గానికి నాయకత్వంవహించి అమెరికన్ వర్గాలతో జరిపిన చర్చలలో ఈ అవకాశాలు కనిపించినాయి.

వ్యాపార పరిశోధన, ఎగుమతి వస్తువుల ఉత్పత్తులను పెంచడానికి ప్రభుత్వం పెక్కు కార్పొరేషన్లను ఏర్పాటుచేస్తుంది.

అమెరికా నుంచి ఈ ప్రతినిధివర్గం తిరిగి వచ్చిన తరువాత బృందం నాయకుడు శ్రీ భగత్ విలేకరులతో మాట్లాడుతూ ఈ బృందం లక్ష్యాలు రెండు వున్నాయని, అందులో మొదటిది 1969—70 లో వున్న 35 కోట్ల డాలర్ల ఎగుమతులు పడిపోకుండా చూడడం, రెండవది వచ్చే అయిదేళ్ళలో అమెరికా చేసుకొనే 34నుంచి 44 లక్షలకోట్ల డాలర్ల విలువగల దిగుమతులలో ఇండియా వాటాను సార్థకమైనంత ఎక్కువ చేయడమని చెప్పారు.

అమెరికాకు జరుగుతున్న 35 కోట్ల డాలర్ల ఎగుమతులను పెంచాలన్న లక్ష్యం నిర్దేశించాలంటే ఈ ఎగుమతి పథకాన్ని బాగా దూకతతో రూపొందించాలని శ్రీ భగత్ చెప్పారు.

శ్రీ భగత్‌కు విదేశ వాణిజ్యశాఖ కార్యదర్శి శ్రీ కె.బి. లాల్ చర్చలలో తోడ్పడ్డారు.

ఇండియా తన ఎగుమతులను రెట్టింపు చేయగలదన్న మాటతోనే కాక, 50 వేలకోట్ల మేరకు సాధించగలదన్నవాదనతో అమెరికా ఏకీభవించిందని శ్రీ లాల్ పేర్కొన్నారు.

ఎలక్ట్రానిక్ పరికరాలు, ఉక్కువస్తువులు, విద్యుదుత్పాదక యంత్రాలను ఇండియా ఎగుమతి చేయగలదని శ్రీ భగత్ చెప్పారు.

ఈ చర్చలు అధికారస్థాయిలోను, అమెరికన్ పెట్టుబడిదారుల ప్రతినిధుల స్థాయిలోను జరిగాయి.

అధికారుల స్థాయిలో జరిగిన చర్చలను పథకాలను అమలుజరిపే స్థాయి చర్చలని శ్రీ భగత్ అభివర్ణించారు.

చర్చలలో అమెరికా ఉత్పత్తుల రంగంలో కొరత వున్నదని, ఇండియా కనుక ప్రత్యేకంగా కృషి చేసినట్టయితే వీటిని తీర్చగలదని కనుగొనినట్టు శ్రీ భగత్ చెప్పారు.

అభివృద్ధి గాంచిన దేశాలకు వర్తమాన దేశాలు తమ ఉత్పత్తులను ఎగుమతి చేయడానికి వీలు కలిగించే అంతర్జాతీయ వాణిజ్య ఒప్పందాన్ని త్వరగా రూపొందించాలని అమెరికాను కోరినట్టు భారత వాణిజ్య బృందం ప్రతినిధి శ్రీ భగత్ చెప్పారు.

ఉభయ దేశాల మధ్య జరిగిన చర్చలలో ఈ విషయం కూడా ప్రస్తావనకు వచ్చినట్టు ఆయన పేర్కొన్నారు.

ఎంత త్వరగా వీలైతే అంత త్వరగా ఈ చర్చలను ముగించాలని అమెరికా ఆసక్తి చూపుతున్నట్టు విదేశ వాణిజ్య మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీ లాల్ చెప్పారు.

త్వరగా అమలుజరపడానికి వీలుగా అంతర్జాతీయ ఒప్పందాన్ని రూపొందించాలని ఢిల్లీ అడ్వాంటేజ్ మహాసభ వర్తమాన దేశాలను కోరింది.

కరాచీలో కార్మికుల సమ్మె

పారిశ్రామిక కేంద్రాలలో సైనికుల కాపలా

కరాచీ, ఫిబ్రవరి 4— వామపక్షకార్మిక సంఘాలు సాధారణ సమ్మె చేయగలమని హెచ్చరించిన దృష్ట్యా కరాచీలోని ప్రధానమైన పారిశ్రామిక ప్రాంతాలలో సైనిక కాపలాపెట్టారు.

కరాచీ శివారులలోని లంచిలో కొన్ని వందలమంది కార్మికులు టాకీలతో ఊరేగింపు జరిపారు. తమ జీతాలుపెంచాలని కోరుతూ వారు సమ్మెచేస్తున్నారు.

ఈ సమ్మె సందర్భంలో ఎట్టి సంఘర్షణలు జరిగినట్టు వార్తలులేవు. సమ్మె పాక్షికంగా విజయవంతమైనట్టు పరిశీలకులు చెబుతున్నారు.

జనరల్ యాహ్యాఖాన్ నిన్న తూర్పు, పశ్చిమపాకిస్తాన్ గవర్నర్లను కలుసుకుని కార్మికుల అల్లర్ల దృష్ట్యా శాంతి భద్రతలను కాపాడడానికి తీవ్రచర్యలు గైకొనాలని ఆదేశాలు పంపారు.

పశ్చిమ ఆసియాలో శాంతి స్థాపనకు కొత్త ప్రతిపాదనలు

ఫ్రాన్సుచే సమర్పణ

న్యూయార్క్, ఫిబ్రవరి 4— పశ్చిమ ఆసియాలో శాంతి స్థాపనకు మిగిలిన మూడు దేశాలకు ఫ్రాన్సు నూతన ప్రతిపాదనలు చేసినట్టు ఇక్కడ దౌత్య వర్గాల ద్వారా తెలియవచ్చింది.

నిన్న జరిగిన నాలుగు అగ్రరాజ్యాల సమావేశంలో ఈ ప్రతిపాదనను సమితిలోని ఫ్రెంచి రాయబారి చార్లెస్ బెర్నార్ ప్రతిపాదించారు. అయితే, ఆ ప్రతిపాదనల వివరాలు ఏమీ తెలియలేదు.

"యుద్ధ విరమణకు అరబ్ రాజ్యాలు కట్టుబడివుండాలి"

అప్పటివరకు విమాన దాడులను విరమించబోమని ఇజ్రాయెల్ ప్రధాని ప్రకటన

తెలావీవ్, ఫిబ్రవరి 4—

అరబ్ రాజ్యాలు యుద్ధ విరమణ పాటిస్తే అరబ్ నగరాలపై విమాన దాడులను విరమించగలమని ఇజ్రాయెల్ ప్రధాని శ్రీమతి గోల్డా మీర్ నిన్న ఇక్కడ చెప్పారు.

యుద్ధ విరమణ ... రెండువైపులు ... గుర్తించిన అమలు ... విధానాలు ... ప్రసంగిస్తూ బోధన ... చెప్పారు.

పశ్చిమ ... రోజుల యుద్ధం ముగిసిన ... రాజ్యాలు యుద్ధ విరమణ ... వారు మాత్రం ఇజ్రాయెల్ ... సాగిస్తూనే వున్నారని శ్రీమతి మీర్ ... వారు.

"మే ... మొదట ... కూర్చున్న పక్షంలో ... విస్తరించి చేసినట్టు ... ముందుకూడా ఎదురుదాడి చేస్తే ... తీవ్రతరమైనదని ... అన్ని ... అని ఆమె ...

అమెరికన్, సిరియా, లెబనాన్ ... కట్టుబడివున్న పక్షంలో ... రెండువైపులా ప్రశాంతి ... పరిస్థితి ... అని ఇజ్రాయెల్ ప్రధాని చెప్పారు.

ఇజ్రాయెల్ ... తక్షణ వేర్పాటు మార్గం ... అన్నారు.

ఇజ్రాయెల్ సైనిక స్థావరాల ధ్వంసం

కైరో, ఫిబ్రవరి 4 ... ఈజిప్టు కమాండోలు ... ఆదివారం ... దాడి ... ఇజ్రాయెల్ ... ప్రాంతంలో ... వున్న ఇజ్రాయెల్ సైనికస్థావరాలధ్వంసం చేసినట్టు సైనిక ప్రతినిధి చెప్పారు.

ఆ తర్వాత యుద్ధవిమానాలు ఇజ్రాయెల్ సైనిక స్థావరాలపై దాడిచేశాయి. ఇజ్రాయెల్‌తో పోరాడడంమినహా అరబ్‌లకు ప్రత్యామ్నాయమార్గం లేదని ప్రెసిడెంట్ నాసర్ మొన్న రాత్రి ప్రకటించినవెంటనే ఈ దాడులు జరిగాయి.

పశ్చిమ ఆసియా పరిస్థితిపై రష్యా హెచ్చరిక : అమెరికా వ్యాఖ్య

వాషింగ్టన్, ఫిబ్రవరి 4—పశ్చిమఆసియా పరిస్థితిపై సోవియట్ యూనియన్ నిన్న పశ్చిమ రాజ్యాలకు పంపిన హెచ్చరికలు, ఇజ్రాయెల్‌కు ఆయుధ సరఫరా చేయాలని అమెరికా చేసిన నిర్ణయం పరిణామనిఇక్కడ అధికార వర్గాలవారు భావిస్తున్నారు.

సోవియట్ యూనియన్, ఇజ్రాయెల్ దాని పొరుగు రాజ్యాలమధ్యఉద్రిక్తత సడలడానికి తోడ్పడబోదని అమెరికా అధికారులు చెప్పారు.

లిబియాకు ఫ్రెంచి ఆయుధాల విక్రయం : ఇజ్రాయెల్ విమర్శ

తెలావీవ్, ఫిబ్రవరి 4— ఇజ్రాయెల్‌కు ఆయుధ సరఫరాను నిషేధిస్తూ లిబియాకు ఆయుధాలను సరఫరా చేయాలన్న ఫ్రెంచి ప్రభుత్వం నిర్ణయాన్ని ఇజ్రాయెల్ పార్లమెంట్ నిన్న తీవ్రంగా విమర్శించింది.

ఫ్రెంచి ఇన్‌ఫర్‌మేషన్ బ్యూరో

ఫ్రెంచి ఇన్‌ఫర్‌మేషన్ బ్యూరో ప్రచురిస్తున్న గోడ పత్రికను కుతూహలంతో చూస్తున్న ఢిల్లీ సమీప గ్రామ పౌరులు.

మీ చెరకు పంటకు

పొటాష్

తప్పక వాడండి

* పొటాష్ అధిక చెరకు దిగుబడి నిస్తుంది
* పొటాష్ చెరకులోని చక్కెరను వృద్ధిచేస్తుంది
* పొటాష్ బెల్లపు నాణ్యాన్ని పెంచుతుంది

వంద కిలోల మ్యూరియేట్ ఆఫ్ పొటాష్‌ను మూడు భాగాలుగా చేసి వేయండి

పొటాష్‌ను అమోనియం ఫాస్ఫేట్‌తో కలిపి మొదటి రెండవ దఫాలలో వాడండి

పొటాష్‌ను యూరియాతో కలిపి వంద రోజులకు ముందు మూడవ దఫాగా వాడండి

సరిని మీకు నమకూర్చే ఎరువు పొటాష్

ఇండియన్ పొటాష్ సప్లై ఏజన్సీ లిమిటెడ్

పోస్ట్ బాక్సు నెం 1633 సికింద్రాబాదు

klron

ప్రజలను వంచిస్తున్న ఫ్రంట్ ప్రభుత్వాలు

పి.ఎస్.పి. మహాసభలో శ్రీ గోరే విమర్శ

బరోలా, ఫిబ్రవరి 4

యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వాలు వాటి పార్టీలు ఇండియాలో ప్రజలను వంచన చేస్తున్నాయని పి. ఎస్. పి. నాయకుడు శ్రీ ఎస్. జి. గోరే నిన్న ఇక్కడ పార్టీ జాతీయ మహాసభల అధ్యక్షోపన్యాసంలో విమర్శించారు.

యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వాలను, వాటి పార్టీలను దుయ్యబడుతూ ఇటువంటి అసహ్యకరమైన రాజకీయాలు నడిపేటందులు మన పార్టీలను రద్దుచేసుకొని, తమకు నచ్చిన పదవులు, అధికారంకన్నా మరేమీ విలువైనవి లేవని బహిరంగంగా ఒప్పుకోవడంకన్నా నికాయతి' అయినది మరొకటి లేదన్నారు.

పశ్చిమ బెంగాల్‌లో యునైటెడ్‌ఫ్రంట్ ప్రభుత్వాన్ని సిపిఐ, జనసంఘం, స్వతంత్ర, ఎస్. ఎస్. పి.లతో కలిసి ఏర్పరచే యునైటెడ్ ఫ్రంట్ గురించి శ్రీ గోరే వ్యాఖ్యానించారు.

"అధికారానికి ఎగబడుతూ ... శక్తి కలదో ... తున్నవి. లేకపోతే ... బెంగాల్‌లో గౌరవనీయులు, ... అజయ్ ముఖర్జీవంటి ... లయంలోనే పెట్టుకొని ... వరకే పరిగణించబడి ... పరిత్యజించవలసిన ... మైన ఆకర్షణ ... చూపు ... తన నవివాహ ... లైన గుణమిక ... గుగా పేదలని ... చ్చింది".

హిందుత్వ ... కూడా ... కావాలి

"భారతీయీకరణం ... భారతదేశం ... జాతి అన్నభావం ... చేయడమే అవి ... ప్రాయమైతే హిందు ... మహా దేశంలోని అన్ని జాతులను ... చేయాలని పి. ఎస్. పి. చైర్మన్ ... జి. గోరే నిన్న ... ఇక్కడి అన్నారు. ... పార్టీ తరమ ... దగ్గు ప్రారంభోపన్యాసం చేస్తూ ... న్నారు:

"భారతదేశం ... పునరుద్ధరించడానికి ... స్వతంత్రంగా ... గాని, బలహీనంగా ... తీయం ... పొందడానికి ... పరిణితి పొందాలన్నది నువ్విదం ... సత్యం."

నడిసముద్రంలో ... మధ్య బెంగాలు ... దుతూ, నౌకలకు ... దీపంవంటిది తమ వాళ్ళ ... గోరే అన్నారు.

రానున్న అసి ... తులో అభ్యుదయం. ప్రజాస్వా ... శక్తియుతమైన జీవిత విధానం కా ... వాదించే బలీయమైన శక్తి ... వ్యవహరించవలసి వస్తుందని ... తన అధ్యక్షోపన్యాసంలో చెప్పా ...

పార్టీ సమస్య ... మొట్టమొదటి పారిగా జరుగుతు ... నలాలైన కార్యవన్ మైదానంలో ... ఈ బలం జరుగుతున్నాయి. ఈ ప్రయత్నాలు "సమాజ వాదినర్" అని పేరు ...

సంప్రదింపులు

ఈ సభకు జపాన్ సోషలిస్టు పార్టీ, ఇటాలియన్ పార్టీ, జర్మన్ ... డెమొక్రాటిక్ పార్టీ, కొలంబియా ... డెమొక్రాటిక్ యాక్షన్‌పార్టీ, ... సోవియట్పార్టీ, న్యూజిలెండ్ లేబర్‌పార్టీ, ... గవూర్ పీపుల్స్ యాక్షన్ పార్టీ ... ప్రతినిధులు ... దేశాలనుంచి వచ్చాయి.

పార్టీ పదస్సు ప్రారంభానికి ముందునగా తొలుత పిఎస్.పి. జాతీయ చైర్మన్ శ్రీ ఎస్. జి. గోరే ... అధ్యక్షుడు "సమాజవాది జిందాబాద్" ... నినాదాలు మిన్నుముట్టాయి.

సభ్యులలో పార్టీ ప్రముఖులను ఆహ్వానిస్తూ పి.యస్. ... శాఖ చైర్మన్ శ్రీ నాథ్వార్ ... కార్యదర్శి ... పరిస్థితి విధానాలను విమర్శించారు.

ఉత్తరప్రదేశ్‌లో కొత్తకాంగ్రెస్, బి. కె. డి. మిశ్రమ ప్రభుత్వం

కొన్ని నిర్దిష్ట సూత్రాల ప్రాతిపదికపైనే సాధ్యం కాగలదని ప్రధాని ఇందిర వివరణ

ఇతర పార్టీలతో సంప్రతింపులకు శ్రీ త్రిపాఠికి అధికారమిస్తూ లెజిస్లేచర్ పార్టీ తీర్మానం

లక్నో ఫిబ్రవరి 3—

ఉత్తరప్రదేశ్ అధికార కాంగ్రెస్, భారతీయ క్రాంతిదళ్ పార్టీలు మిశ్రమ ప్రభుత్వం ఏర్పాటుకు సంబంధించి తమ కార్యక్రమాలను స్పష్టంగా నిర్వచించాలని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నేడు సూచించారు.

అధికార కాంగ్రెస్ లెజిస్లేటర్స్ సమావేశంలో నేడు ప్రసంగిస్తూ ముట్టమొదటి పారిగా ఆమె మిశ్రమ ప్రభుత్వం గురించి ప్రస్తావించారు. మిశ్రమ ప్రభుత్వ స్థాపన కొన్ని సూత్రాలకు లోబడి వుంటుందని ఆమె అన్నారు.

జనసంఘ్, స్వతంత్రపార్టీ, ఎస్. ఎస్. పి., మధ్యను స్వీకరించిన తరువాత శ్రీ గుప్తా ప్రభుత్వం గైకొన్న కొన్ని చర్యలపై చదరించి ప్రస్తావించి చదరించుటకు లొంగి విధానాలను స్పష్టపరచడం సమంజసంకాదు అని ఆమె అన్నారు.

అయితగుట కొత్తగా చేరిన వారితో పాటు రాష్ట్ర అసెంబ్లీలోని అధికార కాంగ్రెస్ పార్టీకి 125 మంది వున్నారని ఎ.బి.సి.సి. ప్రధాన కార్యదర్శి వెల్లడించారు. సమావేశానికి లెజిస్లేచర్ పార్టీ నాయకుడు శ్రీ కమలాపతి త్రిపాఠి అధ్యక్షత వహించారు.

ఇతరపార్టీలతో సంప్రతింపులకు శ్రీ త్రిపాఠికి అధికారం

ఉత్తరప్రదేశ్ అధికారకాంగ్రెస్‌లెజిస్లేచర్ పార్టీ గుప్తా మంత్రివర్గ పతనానికి జరిపే ప్రయత్నాలను గురించి ఇతర పార్టీలతో చర్చలు జరిపే అధికారాన్ని పార్టీ నాయకుడు శ్రీ కమలాపతి త్రిపాఠికి అప్పచెబుతూ ఏకగ్రీవంగా తీర్మానం చేసింది.

మూజువాణీ ఓటుద్వారా ఆమోదించిన ఈ తీర్మానం పార్టీలో కొత్తగా చేరే లెజిస్లేటర్లను చేర్చడానికే అధికారాన్ని కూడా శ్రీ త్రిపాఠికి ఇస్తుంది.

మాజీ మంత్రి శ్రీ స్వామిప్రసాద్ సింగ్ తీర్మానాన్ని ప్రతిపాదించగా, శాసనసభ్యుడు శ్రీ కేదార్‌నాథ్ బలపరచారు.

అంతరం అధికార కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ హెచ్. ఎన్. బహుగుణ అసెంబ్లీలోని మొత్తం కాంగ్రెస్ సభ్యులు 222 మందిలో తమపై పు 120 మంది వున్నారని, వారితోపాటు ఇరువురు జనసంఘ్ సభ్యులు, ఒక రిపబ్లికన్ సభ్యుడు, ఇద్దరు ఇండిపెండెంట్స్ తమ వర్గంలో చేరుతున్నారని ప్రకటించారు.

ప్రధాని మాట్లాడిన సభలో గందరగోళం

లక్నో యూనివర్సిటీ ఆవరణలో శ్రీమతి ఇందిరా గాంధి ప్రసంగిస్తూవుండగా విద్యార్థులలోని రెండు వర్గాల మధ్య కొట్లాట జరిగింది.

శ్రీమతి గాంధి ప్రసంగిస్తూ వుండగా కొందరు "ఇందిరా వెనక్కు వెళ్ళు" అంటూ నినాదాలు చేస్తూ సభ్యులు గలిలో విసిరారు. రెండవ వర్గం విద్యార్థుల సాయంతో పోలీసులు శాంతపరచడానికి యత్నిస్తూవుండగా విద్యార్థులలోని రెండు వర్గాలమధ్య కొట్లాట ప్రారంభమైంది.

ఎన్నికల చిహ్నం కేటాయింపు సమస్య

పార్టీ అగ్రనాయకులతో శ్రీ నిజలింగప్ప చర్చలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3— మిడ్నపూర్ లేక్‌పూర్ అసెంబ్లీ నియోజక వర్గాలనుంచి జరిగే ఉప ఎన్నికలలో తమ పార్టీకి తొడెద్దుల గుర్తు కేటాయించకుండా ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్ చేసిన నిర్ణయంగురించి చర్చించే నిమిత్తం ప్రతిపక్ష కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప పార్టీ అగ్రనాయకుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు.

ఈ విషయంపై ఒక నిర్ణయాన్ని రేపు తీసుకొనవున్నట్టు ఆయన పత్రికా విలేకరులతో చెప్పారు.

ఈ విషయంలో న్యాయమైన తీర్పుకోసం తాము ప్రయత్నించగలమని ఆయనచెప్పారు.

బీహార్‌లో సుస్థిర ప్రభుత్వం

పి. ఎస్. పి. నిర్ణయంతో సాధ్యపడగలదట

పాట్నా, ఫిబ్రవరి 3— శ్రీ దరోగా రాయ్‌ని సమర్థించాలని పి. ఎస్. పి. జాతీయ కార్యవర్గం గైకొన్న నిర్ణయం వల్ల బీహార్‌లో అధికార కాంగ్రెస్, జార్ఖండ్, హల్ జార్ఖండ్, బి. కె. డి. పి. ఎస్. పి. లెజిస్లేచర్లు హర్షం ప్రకటించాయి.

రాష్ట్రంలోని ఇతర సోషలిస్టు శక్తులు కూడా తన ప్రయత్నాలకు సమర్థించగలరని ఆశిస్తున్నామని శ్రీ దరోగారాయ్ అన్నారు.

బీహార్‌లో సుస్థిర మంత్రివర్గం ఏర్పాటు చేయడం ఇప్పుడు సాధ్యపడగలదని విశ్వాసాన్ని ఆయన ప్రకటించారు.

పి. ఎస్. పి. జాతీయ కార్యవర్గం నిర్ణయంతో శ్రీ దరోగారాయ్ ప్రయత్నాలకు మరింత బలం చేకూరింది. బీహార్ అసెంబ్లీలో 17 మంది పి. ఎస్. పి. సభ్యులున్నారు.

శ్రీ దరోగారాయ్ నేడు కొందరు ఇండిపెండెంట్స్‌తో సంప్రతింపులు జరిపారు.

లోక్‌తాంత్రిక్ కాంగ్రెస్‌కూడా శ్రీ దరోగారాయ్‌నిసమర్థించవచ్చు. ఈ పార్టీకి తొమ్మిది మంది సభ్యులు వున్నారు.

తనకు 186 మంది శాసన సభ్యులు సమర్థిస్తున్నట్టు శ్రీ దరోగారాయ్ నేడు ప్రకటించారు. ఈ మేరకు శ్రీ రాయ్ కొద్ది రోజుల క్రితమే గవర్నరుకు జాబితాను సమర్పించారు.

పి. ఎస్. పి. నిర్ణయం దురదృష్టకరమైనదని సంయుక్త సోషలిస్టు పార్టీ నాయకుడు శ్రీ కర్పూరి ఠాకుర్ వ్యాఖ్యానించారు. ఉభయ పార్టీల విలీనీకరణకు వర్గ అవరోధంగా వుండగలదని ఆయన అన్నారు.

మితవాద కమ్యూనిస్టు పార్టీ నేడొక ప్రకటన చేస్తూ రాష్ట్రంలోని సోషలిస్టు శక్తులు కనీస కార్యక్రమం ప్రాతిపదికపై ప్రభుత్వ ఏర్పాటుకు కృషిచేయాలని కోరింది.

ముఖ్యమంత్రి అధికారాల పట్ల శ్రీ అజయముఖర్జి వైఖరి

ఫ్రంట్ విచ్ఛిత్తికి దారితీయగలదని ఉపముఖ్యమంత్రి శ్రీ జ్యోతిబసు హెచ్చరిక

కలకత్తా, ఫిబ్రవరి 3 —

పశ్చిమ బెంగాల్ ఉప ముఖ్యమంత్రి శ్రీ జ్యోతిబసు ముఖ్యమంత్రి శ్రీ అజయ్‌ముఖర్జీకి ఒక లేఖ వ్రాస్తూ ముఖ్యమంత్రి హోదాను గురించి, అధికారాలను గురించి శ్రీ అజయ్‌ముఖర్జీకి గల అపోహలు యునైటెడ్ ఫ్రంట్ విచ్ఛిత్తికి దారితీయగలవని హెచ్చరించారు.

ప్రస్తుతం ముఖ్యమంత్రికి, ఉపముఖ్యమంత్రికి మధ్య నడుస్తున్న వివాదం సందర్భంగా ఉభయుల మధ్య జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాలలో ఇది అయిదవది.

యునైటెడ్ ఫ్రంట్‌ను విచ్ఛిన్నం చేయదలచని పక్షంలో మీరు అనవసరంగా నావ్యవహారాలలో జోక్యం చేసుకొనవద్దు అని శ్రీ జ్యోతిబసు ముఖ్యమంత్రికి స్పష్టపరచారు.

నేను పత్రికలవారికి విడుదలచేసిన లేఖలో ముఖ్యమంత్రి, మంత్రిమండలి నాయకుడుగా తానుమిగిలిన మంత్రులకంటే ఉన్నత స్థానంలో వున్నామని భ్రమిస్తున్నట్టు కనబడుతున్నదని. ముఖ్యమంత్రి ఇతర మంత్రులపై ఉన్నతంగా వుండడానికి రాజ్యాంగం ప్రసాదం అవకాశం లేదని ఆయన పేర్కొన్నారు.

జనవరి 31 వ తేదీన ముఖ్యమంత్రి శ్రీ అజయ్ ముఖర్జీ శ్రీ జ్యోతిబసుకు వ్రాసిన ఒక లేఖలో ప్రభుత్వ రహస్యాలను ఒయటపెట్టడంద్వారా ఉప ముఖ్యమంత్రి తానుచేసిన ప్రమాణాలను ఉల్లంఘిస్తున్నారని, దానికి సంబంధించిన న్యాయశాస్త్ర సమస్యలను పరిశీలించి తరువాత తగిన చర్య తీసుకునే హక్కు తనకు కలదని సూచించారు.

రాజ్యాంగానికి సంబంధించినంతవరకు కాబినెట్‌కు మంత్రి వ్యక్తిగతంగా బాధ్యుడు కాకూడదని, మంత్రివర్గం మొత్తంగా శాసన సభకు బాధ్యత వహించవలసి వుంటుందని శ్రీ జ్యోతిబసు తమ లేఖలో స్పష్టపరచారు. ముఖ్యమంత్రిగాని లేదా మరొక మంత్రిగాని మంత్రివర్గ సమష్టి బాధ్యత లేకుండా గవర్నర్‌కు సలహా ఇవ్వడానికి గాని, లెజిస్లేచర్‌కు బాధ్యత వహించడానికి గాని అవకాశం లేదని ఆయన వివరించారు.

"మీ అధికారాలను గురించి మీకు ఎట్టి ఊహలైనా వుండవచ్చు. అయితే మీ ఊహలను ఆచరించడానికి ప్రయత్నిస్తే మాత్రం నేను లోగడ హెచ్చరించినట్టుగా యునైటెడ్ ఫ్రంట్ విచ్ఛిన్నం కాకతప్పదు." అని ఆయన హెచ్చరించారు.

ముఖ్యమంత్రి శ్రీ అజయ్ ముఖర్జీ శ్రీ జ్యోతిబసు మీద ఆరోపణలు చేశారు. తనకు సంబంధించిన వ్యవహారాలలో ముఖ్యమంత్రి అనవసరంగా జోక్యం చేసుకుంటున్నారని ఆయన ఆరోపించారు. ముఖ్యమంత్రి అపేక్షతో తమ ప్రాధాన్యతనూ తగ్గిస్తున్నారని ఆయన అన్నారు.

లఫాకు రిహాస్యాల చట్టాన్ని తమ సమీకరణకు రాజీకాన్ని కప్పిపుచ్చుకొనడానికి ముఖ్యమంత్రి ఉపయోగిస్తున్నారని ఆయన చెప్పారు.

'నేను బెదిరింపులు భయపడే వ్యక్తిని కాను. నేను నమ్మిన విలువలకోసం ఎంతో కాలం జైలులో గడిపాను" అని ఆయన అన్నారు.

బక్యసంఘటన కొనసాగిన్నంతవరకు తమ కోర్కెలు అని ఆయన అన్నారు.

ఇకపై జరిగే సమావేశానికి హాజరు కావడంపై తాము ఎట్టి నిర్ణయం గైకొన లేదని ఆయన అన్నారు.

యునైటెడ్ ఫ్రంట్ సమావేశానికి బంగ్లా కాంగ్రెస్ ప్రతినిధులు హాజరు కాకపోతే ఏమి జరగనున్నదో తనకు తెలియదని శ్రీధరా అన్నారు. అంటే దాని అర్థంఫ్రంట్ విచ్ఛిన్నం కాగలదని కాని, తాము ఫ్రంట్ నుంచి నిష్క్రమిస్తామని కాని కాదని శ్రీ ధరా వివరించారు.

కేరళలోవలె మిని ఫ్రంట్ ఏర్పాటుచేయబోమని అన్ని పార్టీలు స్పష్టమైన ప్రకటన చేయాలని కేడర్ సమావేశంలో మార్క్సిస్టు పార్టీ కోరగలదని, అట్టి ప్రకటన జరగకుండా ఇతర కార్యక్రమాలను అనుమతించమని ఒక ప్రకటనలో మార్క్సిస్టు పార్టీ నాయకులు హెచ్చరించారు.

ఒరిస్సాలోని తాల్చేర్ వద్ద ఎరువుల కర్మాగారం

బొగ్గు ప్రాతిపదికపై పనిచేసే మొదటి పెద్ద ఫ్యాక్టరీకి త్రిగుణసేన్‌చే శంకుస్థాపన

తాల్చేర్ (ఒరిస్సా), ఫిబ్రవరి 3—

బొగ్గును వినియోగించి ఎరువులను ఉత్పత్తి చేయడానికి ఉద్దేశించిన బ్రహ్మాండమైన కర్మాగారానికి కేంద్ర పెట్రోలియం, రసాయనాల శాఖ మంత్రి డాక్టర్ త్రిగుణసేన్ నేడు శంకుస్థాపన చేశారు

ఈ ఫ్యాక్టరీ ప్రపంచంలో కెల్లా పెద్దది కాగలదట. ఈ ఫ్యాక్టరీలో నూటికి నూటశాతం దేశీయ ముడి పదార్థాలను వినియోగిస్తారు.

70 కోట్ల రూపాయలు ఖర్చు కాగల బ్రహ్మాండమైన ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేస్తూ డాక్టర్ త్రిగుణసేన్ దానిని భారత ప్రజలకు, ముఖ్యంగా ఒరిస్సా ప్రజలకు అంకితం చేశారు. స్వయంసమృద్ధి సాధించడంలో ఇటువంటి కర్మాగారాలు మిక్కిలి వినియోగపడ గలవని డాక్టర్ సేన్ చెప్పారు.

భారతీయ ఇంజనీర్లచే రూపొందించబడే ఈ ఫ్యాక్టరీ దేశీయమైన ముడి పదార్థాలతో పని చేస్తూ ఎరువుల దిగుమతిని తగ్గించడం ద్వారా ఏటా 36 కోట్ల రూపాయలు పొదుపు చేయగలదని ఆయన చెప్పారు. ఎనిమిది వందల ఎకరాల స్థలంలో నిర్మింపబడుతున్న ఈ ఫ్యాక్టరీ ఏటా 120 కోట్ల విలువగల ఆహార పదార్థాల దిగుమతిని తగ్గించి ఆ మేరకు ఆహారోత్పత్తిని అధికం చేస్తుంది అని ఆయన అన్నారు.

20 కోట్ల విదేశీ మారక ద్రవ్యంతో సహా 70-5 కోట్లు వ్యయం కాగల ఈ ప్రభుత్వ రంగం ఫ్యాక్టరీలో నిర్మాణం పూర్తి అయిన 1974 తరువాత ఏటా అయిదు లక్షల టన్నుల యూరియా 2-50 లక్షల టన్నుల అమ్మోనియా ఉత్పత్తి అవుతుంది.

ఎరువుల ఉత్పత్తిలో స్వయంసమృద్ధిని సాధించడానికి దేశీయ ముడి పదార్థాలు వినియోగించాలన్న ప్రభుత్వ విధానాన్ని అమలు పరచడానికిముందట రోజు అయిన ఈ రోజు ఉత్తమమైనదని శ్రీ సేన్ అన్నారు.

ఈ ప్రాజెక్టుతోపాటు మరి రెండు కర్మాగారాల నిర్మాణానికి కూడా ఈ ఏడు శంకుస్థాపనలు జరుగుతాయని డాక్టర్ సేన్ వెల్లడించారు.

"భాషకు సంబంధించిన వైషమ్యాలు వలదు"

మైసూర్ ముఖ్యమంత్రి శ్రీ వీరేంద్రపాటిల్ విజ్ఞప్తి

బెంగుళూరు, ఫిబ్రవరి 3— బెంగుళూరు నగరంలో మిన్సు సంస్థ్యతులకు చెందిన వారు సామరస్య భావంతో నివసిస్తూ వుంటారని, అటి నగరంలో భాషా భేదాలను సృష్టించి వాతావరణం కలుషితం చేయవద్దని మైసూరు ముఖ్యమంత్రి శ్రీ వీరేంద్ర పాటిల్ రాష్ట్ర అసెంబ్లీలో విజ్ఞప్తి చేశారు.

నగరంలో గత మూడు రోజులుగా జరుగుతున్న సంఘటనలను గురించి కాంగ్రెస్ ప్రతిపక్ష పార్టీలు ప్రవేశపెట్టిన వాయిదా తీర్మానంపై ఒక ప్రకటన చేస్తూ ఆయన ఈ విజ్ఞప్తి చేశారు.

నగరంలో నేడు మూడవ రోజు కూడా అల్లర్లు జరిగినట్టు వార్తలు తెలుపుతున్నాయి.

కన్నడ భాషా ప్రేమికులు కొన్ని గృహదహనాలు, రాళ్ళు విసిరడం వంటి చర్యలకు దిగారని తెలుస్తున్నది.

నేటి సాయంత్రం దారిన వెడుతున్న ఒక ఆటో రిక్షాపై రాళ్ళు విసరడంలో ఒక స్త్రీ గాయాలకు గురి అయింది.

మైసూరు అసెంబ్లీలో సంయుక్త విధాయకదళ్ అనే పేరుతో ప్రతిపక్షం ఒకటి ఏర్పడింది. ఈ పార్టీలో 43 మంది సభ్యులు వుంటారు.

రస్సెల్‌కు ప్రధాని నివాళులు

లక్నో, ఫిబ్రవరి 3— గొప్ప తత్వవేత్తను కోల్పోయామని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నేడు బెర్ట్రాండ్ రస్సెల్ మృతికి సంతాప వ్యక్తపరుస్తూ అన్నారు.

ఆయన భారత స్వాతంత్ర్య ఉద్యమాన్ని సమర్థించిన మిత్రుడని ఆమె నివాళులర్పించారు.

జడ్జీల సీనియారిటీ జాబితా

హైకోర్టు సిబ్బంది తయారుచేసింది చెల్లదని డివిజన్ బెంచి తీర్పు

హైదరాబాద్, ఫిబ్రవరి 3— హైకోర్టు పరిపాలనా సిబ్బంది తయారుచేసిన రాష్ట్రంలోని సివిల్ జడ్జీల సమగ్ర సీనియారిటీ జాబితా చెల్లనేరదని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు డివిజన్ బెంచి నేడు తీర్పుచెప్పింది.

శ్రీ గోపాలరావు ఎక్బోటే, శ్రీ పి. శ్రీరాములు సభ్యులుగాగల డివిజన్‌బెంచి తెలంగాణా ప్రాంతం సబ్‌జడ్జీలుగా పనిచేస్తున్న సత్యకుమార్ ప్రభృతులు 18 మంది దాఖలు చేసిన రిట్ పటిషన్స్‌కు అనుమతినిస్తూ పై తీర్పు చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ అవతరణకు ముందు నుంచే తెలంగాణా ప్రాంతంలో వున్న నిబంధనల ప్రకారం సబ్ జడ్జీ ప్రమోషన్ ఆంధ్రప్రాంతంలో వారివలె అర్హతలు, శక్తి సామర్థ్యాలనుబట్టి కాక, సీనియారిటీనిబట్టి వుంటున్నదని ఈపద్ధతిని ఖచ్చితంగా అమలు పరచాలని పిటిషనర్లు తమ కేసులో కోరారు.

అందువల్ల తమకు ముందు ప్రమోషన్ రావలసి వుంటుందని వారు వాదిస్తున్నారు.

డివిజన్ బెంచి ఈ వాదనను ఆమోదించి సీనియారిటీ జాబితాను తిరిగి రూపొందించవలసిందిగా సూచించింది.

హైకోర్టు అసెంబ్లీ భాషా సంస్కరణల చట్టంపై ఉత్పన్నంకాగల వివాదాలను పరిష్కరించడానికి జిల్లా మున్సిఫ్‌లకు అధికార మివ్వడానికి ఉద్దేశించిన బిల్లును మోదవ తేదీన ఆమోదించింది.

ఈనాముల చట్టంలోని నిబంధనల సవరణ

పేద రైతుల హక్కుల రక్షణకు అవసరమని శ్రీ తిమ్మారెడ్డి ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఫిబ్రవరి 3—

ఎస్టేట్స్, ఈనాముల రద్దు చట్టాలక్రింద జారీచేయబడిన నిబంధనలు, ఉత్తరువులను సవరించడానికి తాను సిద్ధంగా వున్నానని రెవిన్యూ మంత్రి శ్రీ తిమ్మారెడ్డి నేడు ప్రకటించారు.

పేదరైతులకు భూమిపై యాజమాన్యం హక్కును పట్టిస్థం చేయడానికి ఈ నిబంధనల సవరణ అవసరమని ఆయన అన్నారు.

ఇక్కడి లెజిస్లేటర్ల, ఎం. పి. ల, అధికారుల సమావేశంలో ప్రసంగిస్తూ రెండునుంచి నాలుగు ఎకరాల భూమి కలిగి, చట్టాలు, చిక్కులలో పడిన నిబంధనలు తెలియని పేద రైతులను కొందరు మోసగిస్తున్నట్టు తనకు ఫిర్యాదులు అందుతున్నాయి అని శ్రీ తిమ్మారెడ్డి పేర్కొన్నారు.

వ్యక్తిగత ఆస్తిని సమాజపరమైన ఆస్తిగా ప్రకటించి కొందరు సర్వేకాలనిబంధనల పేరుతో చిక్కులకు గురి చేస్తున్నారని ఆయన విమర్శించారు.

జమీందారులు, ఈనాందారుల నుంచి వశపరచుకున్న భూములను విడుదలపరచడంలో విపరీతమైన జాప్యం జరుగుతున్నందున ఆయన ఆందోళన వ్యక్తపరచారు. ఈ జాప్యంవల్లనే నష్టపరిహారం చెల్లింపులలో కూడా ఆలస్యం జరుగుతున్నదని ఆయన అన్నారు.

రాష్ట్రంలో భూసంస్కరణల రంగంలో సాధించినది చాలా తక్కువని ఆయన పేర్కొన్నారు.

బీహార్‌లో మిశ్రమ మంత్రివర్గం

పి. ఎస్. పి. చేదోడు

పాట్నా, ఫిబ్రవరి 4— బీహార్ మిశ్రమ మంత్రివర్గంలో చేరాలని బీహార్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ మహామాయ ప్రసాద్ సిన్హా పి. ఎస్. పి. నాయకులకు ఆహ్వానం పంపారు.

ఈ విషయం ఇక్కడి వర్గాలవారు తెలిపారు.

ఎక్కడి నుంచి ఎవరు పోటీ చేయాలనే విషయం గురించి పి. ఎస్. పి. నాయకులు తమ పార్టీ కార్యవర్గంతో సంప్రతించి తమ నిర్ణయాన్ని ప్రకటించగలరని ఆయన అన్నారు.

ఈ ఆహ్వానం పి. ఎస్. పి. నాయకులకు అందినట్టు ఆయన తెలిపారు.

అమెరికాతో టెక్స్‌టైల్ ఒప్పందం

మూడేళ్ళు పొడిగింపు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3— దీర్ఘకాలిక టెక్స్‌టైల్ ఒప్పందాన్ని మరొక మూడు సంవత్సరాలవాటు పొడిగించడానికి ఇండియా, అమెరికాతో సంప్రతించినట్లు విదేశ వాణిజ్య శాఖ కార్యాలయంలో శ్రీ కె. బి. లాల్ వెల్లడించారు.

ఈ ఒప్పందం వస్త్రాల దిగుమతికి అమెరికా కోటాలను నిర్ణయించింది.

పశ్చిమ ఆసియాలో రిష్యా జోక్యం

ఇజ్రాయెల్ విమానదాడులను విరమించకపోతే సంభవమట

పారిస్, ఫిబ్రవరి 4— ఇజ్రాయెల్ అరబ్ దేశాలపై విమానదాడులను విరమించకపోతే తాము జోక్యం కలుగజేసుకొనవలసి వుంటుందని రష్యా హెచ్చరించినట్టు తెలుస్తున్నది.

సోవియెట్ రష్యా ఈ హెచ్చరికను నిన్న ఫ్రాన్స్, బ్రిటన్‌లకు తెలియజేసింది. ఈ హెచ్చరికను ప్రెసిడెంట్ నిక్సన్‌కు తెలియజేశారు.

ఇజ్రాయెల్‌కు వ్యతిరేకంగా తాను తిరిగి యుద్ధాన్ని ప్రారంభించగలనని ప్రెసిడెంట్ నాసర్ రష్యాకు తెలియజేశారని, పెద్ద ఎత్తున ఆయుధాల సహాయం కావాలని అర్థిస్తున్నారని తెలుస్తున్నది.

సినో - సోవియెట్ సరిహద్దులో బారికేడ్స్

మాస్కో, జనవరి 3— చైనా-సోవియట్ రష్యా సరిహద్దులో చైనా పెద్దఎత్తున బారికేడ్స్ నిర్మిస్తున్నట్టు అధికార రీత్యా తెలియవచ్చింది.

సరిహద్దు ప్రాంతాలలోకి చైనా యువకులను ఇటీవల పెద్ద ఎత్తున పనికి కరించారు.

చైనాలో ఇతర ప్రాంతాలలో కూడా కందకాలు త్రవ్వడం వంటి యుద్ధ సన్నాహాలను కొనసాగిస్తున్నారు.

ఇండియాకు అమెరికా పత్తి సప్లయి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3— పి. ఎల్. 480 ఒప్పందం కింద 125,000 బేళ్ళ పత్తిని అమెరికా ఇండియాకు సప్లయి చేస్తుంది.

ఈ విషయం విదేశ వాణిజ్య శాఖ మంత్రి శ్రీ బి. ఆర్. భగత్ నేడిక్కడ వెల్లడించారు.

యునైటెడ్ ఫ్రంట్ విచ్ఛిత్తికి మార్క్సిస్టుల ప్రయత్నం

బంగ్లా కాంగ్రెసు కార్యదర్శి ఆరోపణ

కలకత్తా, ఫిబ్రవరి 4—

పశ్చిమ బెంగాల్ ఐక్యసంఘటనను విచ్ఛిన్నం చేయాలని ఏపార్టీ అయినా ప్రయత్నిస్తున్నదంటే అది మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ మాత్రమేనని బంగ్లా కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ సుశీల్ కుమార్‌ధారా నిన్న ఆరోపించారు.

ఐక్యసంఘటన కొనసాగిన్నంతవరకు తమ కోర్కెలు అని ఆయన అన్నారు.

ఇకపై జరిగే సమావేశానికి హాజరు కావడంపై తాము ఎట్టి నిర్ణయం గైకొనలేదని ఆయన అన్నారు.

యునైటెడ్ ఫ్రంట్ సమావేశానికి బంగ్లా కాంగ్రెస్ ప్రతినిధులు హాజరు కాకపోతే ఏమి జరగనున్నదో తనకు తెలియదని శ్రీధరా అన్నారు. అంటే దాని అర్థంఫ్రంట్ విచ్ఛిన్నం కాగలదని కాని, తాము ఫ్రంట్ నుంచి నిష్క్రమిస్తామని కాని కాదని శ్రీ ధరా వివరించారు.

కేరళలోవలె మిని ఫ్రంట్ ఏర్పాటుచేయబోమని అన్ని పార్టీలు స్పష్టమైన ప్రకటన చేయాలని కేడర్ సమావేశంలో మార్క్సిస్టు పార్టీ కోరగలదని, అట్టి ప్రకటన జరగకుండా ఇతర కార్యక్రమాలను అనుమతించమని ఒక ప్రకటనలో మార్క్సిస్టు పార్టీ నాయకులు హెచ్చరించారు.

బీహార్‌లో మిశ్రమ మంత్రివర్గం

పి. ఎస్. పి. చేదోడు

బరోడా, ఫిబ్రవరి 4— బీహార్ మిశ్రమ మంత్రివర్గంలో చేరాలని బీహార్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ మహామాయ ప్రసాద్ సిన్హా పి. ఎస్. పి. నాయకులకు ఆహ్వానం పంపారని ఆయన తెలిపారు.

పి. ఎస్. పి. నాయకులు తమ పార్టీ కార్యవర్గంతో సంప్రతించి తమ నిర్ణయాన్ని ప్రకటించగలరని ఆయన అన్నారు.

ఈ ఆహ్వానం పి. ఎస్. పి. నాయకులకు అందినట్టు ఆయన తెలిపారు.

వ్యవసాయ విశ్వవిద్యాలయాలు

పంజాబ్, హర్యానాలలో ఏర్పాటుచేస్తూ రాష్ట్రపతి ఆర్డినెన్స్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4— పంజాబ్, కొత్త హర్యానాలలో వ్యవసాయ విశ్వవిద్యాలయాలను ఏర్పాటుచేస్తూ రాష్ట్రపతి నేడు ఆర్డినెన్స్ జారీచేశారు.

మహబూబ్‌నగర్ జిల్లా గ్రామంలో కొట్లాట

నలుగురి మృతి: ముగ్గురికి గాయాలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 4— మహబూబ్‌నగర్ జిల్లాలో ఒక గ్రామంలో బాలాపికి సీటిచ్చుటనే విషయంలో తగాదా మూలంగా జరిగిన కొట్లాటలో నలుగురు మరణించగా ముగ్గురు గాయపడినట్టు ఇక్కడ అధికార వర్గాలద్వారా తెలిసింది.

ఎర్రగుంట లదుపులోనికి తెచ్చేందుకు [illegible] అక్కడకు తరలించారు. [illegible] పోలీసులు [illegible] చేస్తున్నారు.

[illegible] తెలియజేస్తున్నారు. [illegible] ఆయన అన్నారు.

"దారిద్ర్య నిర్మూలనకు పాటుపడండి"

యువజనులకు ప్రధాని ఇందిర ఉద్బోధ

లక్నో, ఫిబ్రవరి 4—

దేశంలో సోషలిజం ప్రవేశపెట్టడానికి, దారిద్ర్యాన్ని నిర్మూలించడానికి కృషి చేయవలసిందని ప్రధాని శ్రీమతి ఇందిర దేశంలోని యువకులను కోరారు.

ఆమె నిన్న [illegible] ఉత్తరప్రదేశ్ యువజన కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం, యూనివర్సిటీ [illegible] సమావేశంలో ప్రసంగిస్తూ ఆ [illegible] మాట్లాడారు.

ఉత్తరప్రదేశ్ 24 జిల్లాల పర్యటన నను ఆమె ముగిం[illegible]న్నారు.

ఉత్తరప్రదేశ్ [illegible]ల్లింగ్ జర్నలిస్టుల సమావేశం [illegible] దేశాన్ని ప్రాచీన దృక్పథం [illegible] నూతన మార్గంలోకి [illegible]లని జర్నలిస్టులను ప్రధాని కోరారు.

ప్రధాని [illegible] కాంగ్రెసు కార్యకర్తలు సమావేశంలో [illegible] ప్రస్తుత విద్యా వ్యవస్థ సరి[illegible], దీనిని ప్రజల సహకారంచేతనే [illegible] సాధ్యమని, ఇందుకోసం నూతన [illegible]లు, మూతన లోచనా సరళి [illegible] ఆమె చెప్పారు.

సోషలిజం [illegible] మార్గంలో [illegible] అటంకాలున్నాయి [illegible] పరిష్కరించాలనేదాని వీటినన్నిటిని [illegible] విరుద్ధంగా దారిద్ర్యాల నిర్మూ[illegible] కృషి చేయాలని, అయితే [illegible] అకస్మికంగా జరిగేదికాదు [illegible] అన్నారు.

తొలుత [illegible] యూనివర్సిటీ వద్ద విద్యార్థుల సమావేశం [illegible] ఇటీవల ప్రజలలో [illegible] ఉత్సాహాన్ని నిలబెట్టడానికి [illegible] ఆమె విద్యార్థులను కోరారు.

ఇతర దేశాలతో [illegible] మక్కువ అధికరించే కన్నా [illegible] అభివృద్ధి చేయడానికి స్వంత [illegible] అని ప్రధాని ఉద్ఘాటించారు.

జాతి పురోగమించాలంటే ప్రస్తుత ఆలోచన సరళి [illegible] మారాలని, ఆమె సూచించారు.

అట్టడి [illegible] పట్టి మార్పుపల్ల ప్రయోజనం [illegible] కావలసింది జీవితం లోను, సమాజంలోను [illegible] నూతన వుండాలని ప్రధాని అన్నారు.

ఉత్తర ప్రదేశ్ [illegible] కాంగ్రెస్ లెజిస్లేటర్ల [illegible] ప్రసంగిస్తూ దేశం [illegible] వున్నందున పల్లె సీమల [illegible] తరువాతనే తాము అనుసరించవలసిన మార్గాన్ని స్పష్టం చేసికొనవలసి [illegible] లెజిస్లేటర్లను కోరింది.

వినాదాలు, [illegible] పట్టుకొంటే భవిష్యత్తు [illegible] వుంటుందని ఆమె హెచ్చరించారు.

కాంగ్రెస్ [illegible] తరువాత దేశంలోపరిస్థితి [illegible]గా ఉత్తరప్రదేశ్‌లో పరిస్థితి గురించి [illegible] ఈ పరిస్థితి అందరికి సవాలు [illegible] ధైర్యంలేని, ఆత్మవిశ్వాసంలేని [illegible] అన్నారు.

"కొన్ని సం[illegible]లుగా నిర్ధారించబడిన విధానాలు [illegible] అమలు జరిగిన్నందువల్ల మనం వాతావరణం [illegible]. ఇంతే ప్రజల ఆశలు [illegible] ప్రతిబింబించడానికి మన [illegible] కార్యక్రమాలను తిరిగి [illegible]ంచుకోవాలి."

ప్రస్తుత [illegible] రెండేళ్ళు అటగా గాని, లేదా [illegible]కోసం రాజకీయాలుగా గాని పరిగణించి [illegible] ప్రజా లెజిస్లేటర్లను కోరారు.

నేడు [illegible] పోరాటం దేశ భవిష్యత్తును నిర్ణయిస్తుందని, పోషలిజం సాధనలోనే దేశానికి ముక్తి లభిస్తుందని ప్రధాని అన్నారు.

ఉత్తరప్రదేశ్ బ్యాంకింగ్ జర్నలిస్టుల 21వ వార్షిక సమావేశాన్ని ప్రారంభిస్తూ జాతీయ బ్యాంకులను ఉదాత్తపరచడం ప్రతిదేశీయపరచేయడం ఎత్తివేత మంచిదైనదని ప్రధాని అన్నారు.

దేశంలో [illegible] చేసే అలవాటునే పత్రికలు [illegible] ప్రచారం చేస్తున్నాయని ఆమె విమర్శించారు.

ఉదాహరణకు [illegible] సాంఘికసేవ, [illegible] వర్గాలలోను ఏమి జరుగుతున్నదో [illegible] మందికి తెలుసు [illegible] అన్నారు.

జర్నలిస్టులు [illegible] దాన్ని అలవరుచుకోవాలని ప్రధాని హితవు చెప్పార

వ్యవసాయ కార్మికుల గృహనిర్మాణ పథకాలకు పదికోట్లతో నిధి ఏర్పాటు

రాష్ట్ర మంత్రి శ్రీ రాజనరసింహ వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) కర్నూలు, ఫిబ్రవరి 4—

చతుర్థ ప్రణాళికా కాలంలో గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయ దారులకు గృహ నిర్మాణ పథకాలను అమలుజరిపే నిమిత్తం పదికోట్ల రూపాయల రివాల్వింగ్ ఫండ్‌ను నెలకొల్పారని రాష్ట్ర గృహ సౌకర్య కల్పన, క్రీడల శాఖ మంత్రి శ్రీ రాజ నరసింహ నిన్న వెల్లడించారు.

1971 ఆర్థిక సంవత్సరంలో గృహ నిర్మాణ పథకాలను అమలుజరిపేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అయిదు కోట్ల రూపాయలు కేటాయించిందని, గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయ కార్మికుల గృహ నిర్మాణ పథకాలకు కేంద్ర ప్రభుత్వం 75 శాతం ఆర్థిక సహాయం కలుగజేస్తుందని, మిగతా 25 శాతం ఖర్చును కార్మికులు భరించవలసి వుంటుందని మంత్రి శ్రీ రాజనరసింహ చెప్పారు.

కాగా, గ్రామాలలో విశేష స్థలాలను రాష్ట్ర ప్రభుత్వం సమకూర్చుతుందని, ఆంధ్రప్రదేశ్‌లో ఈ పథకాల అమలుకు ప్రతి జిల్లాలోని రెండు గ్రామాలను చేపడతారని ఆయన తెలిపారు.

జీవిత బీమా సంస్థ గృహ నిర్మాణ పథకాలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జిల్లా కేంద్రాలలో అమలుజరుపనున్నదని, ప్రారంభంలో విజయవాడ, గుంటూరు, వాల్తేరు పరిసరాలు, హైదరాబాద్ సమీపాన కూకట్‌పల్లి ప్రాంతాన్ని ఎన్నికచేశారని ఆయన చెప్పారు.

"నేను కళలకే కాదు, ఏ విషయం పట్ల ప్రజలకు శ్రద్ధలేదు. చివరకు రాజకీయాలన్నా అంతే. లేకుంటే ఇన్ని అత్యాచారాలు జరగవు. పేదరికంపై స్వార్థం పెరిగినది. ద్వేషం, అసూయ ప్రబలమయ్యాయి. బ్రిటిష్‌వారి తాయాలో కళలు దెబ్బతిన్నా, స్వాతంత్ర్యానంతరం ప్రభుత్వం ఈతిబాధలు దిద్దుకుంటూ, కళలపట్ల ఇప్పుడిప్పుడే శ్రద్ధ చూపుతున్నది. ప్రజలు కూడా సహకరించి నప్పుడే దేనికైనా ఉపయోగం వుంటుంది. అన్ని విద్యాలయాలలో స్వీయలోపాలను తొలగించుకోవడమే గొప్ప విద్య. సినిమాలు నాటక కళ దెబ్బతినడం కాదు. సమాజం పరిణామదశలో వున్నప్పుడు నాట్యులు సహజం. రేపు సినిమాలకు సంబంధించి మరొకటి రావచ్చు. అయితే, దేనికుగుణమైన మార్పులను నాటక ప్రపంచంలో ప్రవేశపెట్టి ముందుకు పోయాలి" అని ఆయన వక్కాణించారు.

[illegible] కళపట్ల తమకు ఎంత [illegible] అన్నదానికి వారే ప్రశ్నించుకోవాలి. [illegible]రంగంలో సంపూర్ణ అనుభవం పొందిన నా కోరిక, పట్టణాలలో థియేటర్ల [illegible] జిల్లాలలో ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని తెలుస్తున్నది. వేచిచూడాలి. నేను [illegible] వెళ్ళిన సన్మానంచేసి, ఆర్థిక [illegible] కోర్కెలను నా ముందు పెడుతు[illegible] ఈ విధంగా విరాళాలు ఇచ్చు[illegible] చివరకు నాకు మిగిలేదేమిటి? [illegible]రంగంలో ఆర్జించినమొత్తంలో [illegible] విద్యాలయాలకు ఇచ్చివేశాను" [illegible] నాగేశ్వరరావు అభిభాషించారు.

[illegible]రిపత్తు గౌరవఅధ్యక్షులు శ్రీ జి.వి. [illegible] సభకు అధ్యక్షత వహించారు. [illegible] అధ్యక్షులు శ్రీ కోకా నారాయణస్వామి [illegible] పలికారు.

[illegible] మునిసిపల్ కౌన్సిల్ చైర్మన్ [illegible] పోలాపాలరావు ప్రారంభిస్తూ, [illegible] పేట హాలు అదునికీకరణ [illegible] సహాయపడవలసినదిగా శ్రీ [illegible] కోరారు.

[illegible] శ్రీరంగనాయుడు శ్రీఅక్కి[illegible] నాగేశ్వరరావుకు స్వాగతం పలికారు. [illegible] శ్రీ లంక సుందరరామయ్య వివే[illegible] సమర్పించారు. శ్రీ రెంటాల గోపాల [illegible] శ్రీ విడియాల వంగ్రశేఖరరావు [illegible] సన్మానించారు.

[illegible] రంగస్థల నటుడు శ్రీ కట్టా అచ్చయ్య [illegible] శ్రీ అక్కినేని చేతిమీదుగా ఘనంగా సన్మానించడం జరిగింది. శ్రీ పిన్నకోట వెంకటేశ్వరరావు స్వాగత వచనాన్ని సమర్పించి, [illegible] "హాస్య కళావిదిగా" పేర్కొన్నారు. [illegible]రిపత్తు తరపున శ్రీ అక్కినేని నాగేశ్వరరావు కూడా సూతన వస్త్రాలను సమర్పించారు.

పెదగంటాడు కొండలలో నక్సలైట్ అరెస్టు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 4— శ్రీకాకుళం జిల్లా కానీబుగ్గ పోలీసుస్టేషన్ పరిధిలోని పెదగంటాడు కొండలలో మందసు చెందిన ఒక నక్సలైట్‌ను కడచిన ఆదివారం నాడు పోలీసులు అరెస్టుచేసి కొన్ని నాటు బాంబులు, బిళ్ళలు, మందులు, కొంత సాహిత్యాన్ని వశపరచుకొన్నారు.

నిన్న ఇక్కడ పోలీసు ప్రధాన కార్యాలయానికి అందిన సమాచారం ప్రకారం నక్సలైట్లముఠా పోలీసు బృందంపై నాటు బాంబులను విసరినట్టు ఒక పోలీసును గాయపరచినట్టు తెలుస్తున్నది.

తమకు సహాయ పడవచ్చిన పదవాలు నక్సలైట్స్ ఈ సంఘర్షణలో కలసిపోయి నందువల్ల పోలీసులు కాల్పులు సాగింపలేక పోయారట.

స్వాధీనం చేసుకొన్న దస్తులను భావనపురంలో జరిగిన నేరాల కాలాకువని గుర్తించబడినట్టు అందిన సమాచారం వల్ల తెలుస్తున్నది.

నాటకంలో పసవుంటే టెలివిజన్ కూడా ఎదుర్కోలేదు

బందరు సభలో శ్రీ అక్కినేని నాగేశ్వరరావు అభిభాషణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

బందరు, ఫిబ్రవరి 4— "అసలు నాటకం రచనలో పసఉంటూ ఉంటే, దేని మీదేకాదు; టెలివిజన్ కూడా నాటకరంగాన్ని ఎదుర్కోలేదు." అని మొన్న ఇక్కడి లేడీస్ క్లబ్బు ఆవరణంలో నాటకాల పోటీలకు ప్రారంభోత్సవం చేస్తూ "నటసమ్రాట్" "పద్మశ్రీ" అక్కినేని నాగేశ్వరరావు అభిభాషించారు.

"నేను కళలకే కాదు, ఏ విషయం పట్ల ప్రజలకు శ్రద్ధలేదు. చివరకు రాజకీయాలన్నా అంతే. లేకుంటే ఇన్ని అత్యాచారాలు జరగవు. పేదరికంపై స్వార్థం పెరిగినది. ద్వేషం, అసూయ ప్రబలమయ్యాయి. బ్రిటిష్‌వారి తాయాలో కళలు దెబ్బతిన్నా, స్వాతంత్ర్యానంతరం ప్రభుత్వం ఈతిబాధలు దిద్దుకుంటూ, కళలపట్ల ఇప్పుడిప్పుడే శ్రద్ధ చూపుతున్నది. ప్రజలు కూడా సహకరించి నప్పుడే దేనికైనా ఉపయోగం వుంటుంది. అన్ని విద్యాలయాలలో స్వీయలోపాలను తొలగించుకోవడమే గొప్ప విద్య. సినిమాలు నాటక కళ దెబ్బతినడం కాదు. సమాజం పరిణామదశలో వున్నప్పుడు నాట్యులు సహజం. రేపు సినిమాలకు సంబంధించి మరొకటి రావచ్చు. అయితే, దేనికుగుణమైన మార్పులను నాటక ప్రపంచంలో ప్రవేశపెట్టి ముందుకు పోయాలి" అని ఆయన వక్కాణించారు.

[illegible] కళపట్ల తమకు ఎంత [illegible] అన్నదానికి వారే ప్రశ్నించుకోవాలి. [illegible]రంగంలో సంపూర్ణ అనుభవం పొందిన నా కోరిక, పట్టణాలలో థియేటర్ల [illegible] జిల్లాలలో ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని తెలుస్తున్నది. వేచిచూడాలి. నేను [illegible] వెళ్ళిన సన్మానంచేసి, ఆర్థిక [illegible] కోర్కెలను నా ముందు పెడుతు[illegible] ఈ విధంగా విరాళాలు ఇచ్చు[illegible] చివరకు నాకు మిగిలేదేమిటి? [illegible]రంగంలో ఆర్జించినమొత్తంలో [illegible] విద్యాలయాలకు ఇచ్చివేశాను" [illegible] నాగేశ్వరరావు అభిభాషించారు.

[illegible]రిపత్తు గౌరవఅధ్యక్షులు శ్రీ జి.వి. [illegible] సభకు అధ్యక్షత వహించారు. [illegible] అధ్యక్షులు శ్రీ కోకా నారాయణస్వామి [illegible] పలికారు.

[illegible] మునిసిపల్ కౌన్సిల్ చైర్మన్ [illegible] పోలాపాలరావు ప్రారంభిస్తూ, [illegible] పేట హాలు అదునికీకరణ [illegible] సహాయపడవలసినదిగా శ్రీ [illegible] కోరారు.

[illegible] శ్రీరంగనాయుడు శ్రీఅక్కి[illegible] నాగేశ్వరరావుకు స్వాగతం పలికారు. [illegible] శ్రీ లంక సుందరరామయ్య వివే[illegible] సమర్పించారు. శ్రీ రెంటాల గోపాల [illegible] శ్రీ విడియాల వంగ్రశేఖరరావు [illegible] సన్మానించారు.

[illegible] రంగస్థల నటుడు శ్రీ కట్టా అచ్చయ్య [illegible] శ్రీ అక్కినేని చేతిమీదుగా ఘనంగా సన్మానించడం జరిగింది. శ్రీ పిన్నకోట వెంకటేశ్వరరావు స్వాగత వచనాన్ని సమర్పించి, [illegible] "హాస్య కళావిదిగా" పేర్కొన్నారు. [illegible]రిపత్తు తరపున శ్రీ అక్కినేని నాగేశ్వరరావుకు నటరాజవెండివిగ్రహం, బంగారు పూతతో కూడిన వీణ్ణును బహూకరించి, సూతన వస్త్రాలు సమర్పించారు. వలువురు కూడా సూతన వస్త్రాలను సమర్పించారు.

నూలు ధరల పెరుగుదల

పారిశ్రామికుల ఆందోళన: శ్రీ ప్రగడ కోటయ్య ప్రకటన

("ఆంధ్రజ్యోతి" విశేషం)

చీరాల, ఫిబ్రవరి 4—హద్దు, అపు లేకుండగా రోజురోజుకు పెరుగుతున్న నూలుధరలను అదుపులోపెట్టి, చేనేత పరిశ్రమను సంరక్షించవలసిందిగా ప్రభుత్వాన్ని అర్థిస్తూ ఆంధ్రప్రదేశ్ చేనేత కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ ప్రగడ కోటయ్య విజ్ఞప్తి చేశారు.

గత పదిరోజులలోను నూలు ధరలు విపరీతంగా పెరిగిపోయాయని ఆయన వెల్లడించారు.

నూలు ధరలు ఈ విధంగా ఆకాశాన్ని అంటడానికి ముఖ్య కారణం అదుపులేని నూలు ఎగుమతులను ప్రోత్సహించడమే. ఎగుమతులు సాగవలసిందే కాని, దేశావసరాలకు దెబ్బ తగలకుండగా చూడడం ప్రభుత్వం దార్యత. ప్రభుత్వం తన బాధ్యతలను విస్మరించడం వల్లనే నూలు కొరత ఏర్పడి నూలు ధరలు చుక్కలు చూస్తున్నాయి" అని శ్రీ కోటయ్య విమర్శించారు.

వరుసగా వచ్చిన వరదలు, తుపానులవల్ల కోస్తాజిల్లాల రైతులు, తదితరప్రజలు ఆర్థికంగా దెబ్బతినడంతో చేనేత వస్త్ర వ్యాపారంలో మాంద్యం ఏర్పడి, చేనేత పారిశ్రామికులలో నిరుద్యోగం వ్యాపిస్తున్నదని కూడా శ్రీ ప్రగడ కోటయ్య తమ ప్రకటనలో పేర్కొన్నారు.

నూలు ధరలకు తోడుగా చేనేత పరిశ్రమ నూలు అద్దకం కొరకు విశేషంగా ఉపయోగించే "ఎఎస్.జి. నెప్తాల్"ఒక కే.జి రు. 45 ల నుంచి రు. 280 లకు పెరిగినది. ఇది దారుణం. సామ్యవాదాన్నిగురించి పదే పదే మాట్లాడుతున్న మన ప్రభుత్వాలు వెన్వెంటనే తగు చర్యలు తీసికొని చేనేత పరిశ్రమకు వలయు నూలు, రంగులు రసాయనాల ధరలను వెంటనే అదుపులోపెట్టి, చేనేత పారిశ్రామికులను కాపాడవలసిందిగా కోరుతున్నాను"అని ఆయన అర్థించారు.

చల్లపల్లి వద్ద స్వల్ప భూకంపం

హైదరాబాద్, ఫిబ్రవరి 4— కృష్ణాజిల్లాలోని చల్లపల్లి, వక్కంగడ్డ గ్రామాలలో మొన్న మధ్యాహ్నం 3.40 నిమిషాలకు కొద్ది సెకండ్లపాటు భూమి కంపించినట్టు ఇక్కడకు అందిన సమాచారం తెలుపుతున్నది.

ప్రాణనష్టంగాని, ఆస్తినష్టంగాని జరిగినట్టు వార్తలు లేవు.

మాజీమంత్రి వివరణ

బందరు, ఫిబ్రవరి 4—కృష్ణాజిల్లా దివి తాలూకా చల్లపల్లి సమీపాన పెదప్రోలునాలుగు ఫర్లాంగుల దూరంలో గ్యాస్, ఆయిల్ రీసెర్చి డిపార్టుమెంట్‌కు సంబంధించిన యూనిట్ అవనిగడ్డలో మకాంచేసి పెదప్రోలు, కొత్తపాలెం మధ్యలో 134 అడుగుల లోతున త్రవ్వి ప్రేల్చగా వచ్చిన శబ్దం ఆ చుట్టుపక్కల గ్రామాలలో అలజడిని కలిగించినది.

దానిని భూకంపంగా భావించి ప్రజలు భయభ్రాంతులయారు.

మాజీమంత్రి శ్రీ ఎస్. ఆర్. పి. శివరామప్రసాద్ ఆవిగడ్డ వెళ్ళి దానికి సంబంధించిన అధికారులతో మాట్లాడి, దాని విషయంలో అలజడి, భయం వద్దని చెప్పారు.

ఇది భూకంపం కాదని, ప్రయోగాల శబ్దాలని శ్రీ శివరామప్రసాద్ చెప్పారు.

భీమవరం త్యాగరాజ భక్తసభ స్వర్ణోత్సవ సందర్భంలో గాన కచేరీ జరుపుతున్న శ్రీమతి కె. పట్టమ్మాళ్

పాఠశాలలలో శాస్త్రీయ సంగీతాభ్యాసానికి వీలు

కల్పనకై భీమవరం పౌరసన్మాన సభలో శ్రీమతి ఎం. ఎస్. సుబ్బులక్ష్మి విజ్ఞప్తి

మంత్రి శ్రీ రామలింగరాజుకు కూడా సన్మానం

("ఆంధ్రజ్యోతి" విశేషం) భీమవరం, ఫిబ్రవరి 4—

ముసిసిపాలిటీల వారు తమ పాఠశాలలలోని బాలబాలికలకు శాస్త్రీయ సంగీతంలో కొంత శిక్షణ గరిపే అవకాశాలను కల్పిస్తే బాల్యావస్థలోనే కళాజ్ఞానం అలవడడానికి వీలు వుంటుందని, అందుకు దోహదించవలెనని మొన్న ఇక్కడ తమకు జరిగిన పౌర సన్మాన సభలో ప్రఖ్యాత గాయని శ్రీమతి ఎం. ఎస్. సుబ్బులక్ష్మి విజ్ఞప్తి చేశారు.

శ్రీమతి సుబ్బులక్ష్మికి, ఆంధ్రప్రదేశ్ దేవాదాయ శాఖ మంత్రి శ్రీ రుద్రరాజు రామలింగరాజుకు పౌర సన్మానం జరిగినది.

పురపాలక సంఘం అధ్యక్షులు శ్రీ తటవర్తి నరసింహారావు సమర్పించిన వినతిపత్రానికి మంత్రి సమాధానం చెబుతూ ఈ పురపాలక సంఘానికి అవసరమైన నిధులు ఇవ్వడంలో ప్రభుత్వం తరపున తగు సహాయం చేస్తామని హామీ ఇచ్చారు.

తమకు జరిగిన సన్మానానికి శ్రీమతి సుబ్బులక్ష్మి కృతజ్ఞత తెలుపుతూ కొన్ని మాటలు చేశారు.

సంగీత విద్వాంసులు, విదుషీమణులు ఎవరిని గురువులుగా భావిస్తున్నారో ఆ త్యాగరాజస్వామి, శ్యామాశాస్త్రి, రామదాసు, క్షేత్రయ్య పాడిన కృతులన్నీ తెలుగుభాషేఅని, ఆ భాష తమిళ గాయనీగాయకులకు కూడ అనుగుణమైన భాషేనని ఆమె అభిభాషించారు.

తెలుగు భాషలో కర్ణాట సంగీతం మూడు వువ్వులు అడుకాయలుగా ప్రవర్తిల్లవలెనని తాను ఆశిస్తున్నానని, అలా ప్రవర్తిల్లడానికి పురపాలక సంఘాలు తోడ్పడతగునని ఆమె వక్కాణించారు.

మన సంఘంలో సమతా భావం, సత్యం, లోకసేవ పెంపొందవలెనని, ఈ గుణాలనే త్యాగరాజస్వామి అనేక కీర్తనలలో ఎలుగెత్తి చాటారని, తెలుగునాడులో ప్రతి ఇంటా త్యాగయ్య కీర్తనలు ప్రతిధ్వనింపవలెనని, తిరువయ్యూరులో జరుగుతున్న మాదిరి తిరుపతిలో కూడ ప్రతి సంవత్సరం త్యాగరాజ స్వామివారి జయంతి వైశాఖ మాసంలో జరపడం సముచితమని శ్రీమతి సుబ్బులక్ష్మి అభిభాషించారు.

ఉపాధ్యక్షులు శ్రీ పి. చంద్రశేఖరరావు వందన సమర్పణం చేశారు.

తిరుపతి దేవస్థానం ఆస్థాన గాయకత్వం

తిరుమల — తిరుపతి దేవస్థానంలో ఒక సంవత్సరం ఆస్థాన గాయకురాలుగా శ్రీమతి సుబ్బులక్ష్మిని దేవస్థానం బోర్డువారు నియమించిన సందర్భంగా శ్రీమతి సుబ్బులక్ష్మి అందుకు సుముఖంగా లేనట్టు, తమ కంటె ఇంకా పెద్దలు వున్నందున ఈ సంవత్సరం వారిలో ఎవరినైనా నియమించమని కోరినట్టు, అయినప్పటికి ఈ ఆహ్వానాన్ని మన్నించి అందుకు అంగీకరించవలసినదిగా దేవస్థానం బోర్డు అధ్యక్షులు శ్రీమతి సుబ్బులక్ష్మిని కోరినట్టు తెలుస్తున్నది.

స్వర్ణోత్సవాలు

స్థానిక త్యాగరాజ భక్త సభ స్వర్ణోత్సవాలు, బాపూజీ, కాళ్ళ నారాయణదాసు ఆరాధనోత్సవాల సందర్భంగా ఒకటవ తేదీ సాయంత్రం శ్రీ మధురై సోమసుందరం గాత్రకచేరీ జరిగినది.

శ్రీ లాల్‌గుడి జయరామన్ వాయులీనం శ్రీ రామ్నాడ్ మురుగుబూపతి మృదంగంతో సహకరించారు.

ముగింపు కచేరీ

స్థానిక శ్రీ త్యాగరాజ భక్త సభ స్వర్ణోత్సవాలు రెండవ తేదీ రాత్రి శ్రీమతి ఎం. ఎస్. సుబ్బులక్ష్మి గాత్రకచేరీతో సమాప్తమయాయి.

అంతకుముందు తిరుపతి దేవస్థానం కమిటీ చెయిర్మన్ శ్రీ గోకరాజు రంగిరాజు అధ్యక్షతన జరిగిన సదస్సులో మద్రాసు విశ్వవిద్యాలయం యు.జి.సి. ప్రొఫెసరు శ్రీ సి. సాంబమూర్తి త్యాగరాజస్వామి సంగీతం, సాహిత్యం భక్తికో ముడిపడి వున్నందున దాగావన్నెకెక్కినవని వివరించి ప్రతివ్యక్తి త్యాగయ్య కృతులను మననం చేయవలెనన్నారు.

శ్రీ చెరుకువాడ వెంకటసుబ్బారావు స్వాగతం పలకగా, కార్యదర్శి శ్రీ కారుమూరి వెంకటేశ్వరరావు నివేదికను సమర్పించారు.

ఆంధ్రప్రదేశ్ దేవాదాయ శాఖ మంత్రి శ్రీ రుద్రరాజు రామలింగరాజు స్వర్ణోత్సవ సందేశాన్ని విడుదలచేశారు. భక్తసభకు సేవ చేసిన గాయనీగాయకులను, కళాకారులను సభవారు సత్కరించారు.

భీమవరంలో త్యాగరాజ భక్తసభ స్వర్ణోత్సవాలు

ప్రముఖుల సంగీత కచేరీలు

("ఆంధ్రజ్యోతి" విశేషం)

భీమవరం, ఫిబ్రవరి 4 — మొన్న ఇక్కడి త్యాగరాజ భక్త సభ స్వర్ణోత్సవాలకు మద్రాసు శ్రీ పార్థసారథి స్వామి సభ కార్యదర్శి శ్రీ దొరస్వామి అధ్యక్షతన ఆంధ్రప్రదేశ్ జనసంబంధ శాఖ మంత్రి శ్రీ ఎ. వాసుదేవరావు ప్రారంభోత్సవం కావించారు.

శ్రీ చెరుకువాడ వెంకట సుబ్బారావు స్వాగతం పలికారు. ఆహ్వాన సంఘం అధ్యక్షులు శ్రీ కుడుపేటి సత్యనారాయణమూర్తి సన్మాన పత్రాన్ని సమర్పించారు. భక్తసభ కార్యదర్శి శ్రీ కారుమూరి వెంకటేశ్వరరావు నివేదికను సమర్పించారు.

శ్రీ దొరస్వామి తమ అధ్యక్షోపన్యాసంలో స్థానిక భక్తసభ 60 సంవత్సరాలుగా శ్రీ త్యాగరాజస్వామిని సేవించడం చాలా ప్రశంసనీయమని కొనియాడారు.

శ్రీరంగానికి చెందిన శ్రీషేక్ చినమౌలానా బృందంవారు నాదస్వర కచేరీ చేశారు. ముఖ్యంగా అభేరీ రాగంతో "నగుమోము" కీర్తన భక్తులను ముగ్ధులను కావించినది.

శ్రీ గవర శ్రీమన్నారాయణ అభినందనలతో సభ ముగిసినది.

రెండవ రోజున శ్రీ మంగళంపల్లి బాలమురళీకృష్ణ గాత్ర కచేరీ జరిగినది. శ్రీ అన్నవరపు రామస్వామి వీణేలు, శ్రీ దంతమూరి రామమోహనరావు మృదంగంతో సహకరించారు.

ఈ సందర్భంగా శ్రీ బొండా వాగేశ్వరరావు, శ్రీ గమిని సత్యనారాయణ శ్రీ బాలమురళీకృష్ణకు సువర్ణ పతకాన్ని బహూకరించారు. సభాధ్యక్షులు శ్రీ గవర శ్రీమన్నారాయణ పతకాన్ని అందచేశారు.

మూడవ రోజున మద్రాసుకు చెందిన శ్రీ మహారాజపురం సంతానం గాత్ర కచేరీ జరిపారు. శ్రీ తిరువతి పొన్నారావు వీణేలు, శ్రీ యల్లా వెంకటేశ్వరరావు మృదంగం వాయించారు.

శ్రీ సంతానం ప్రథమం నుంచి చివరి వరకు ఒకే బాణీ గానంచేసి ప్రేక్షకులను కదలకుండా చేశారు.

శ్రీ ఆర్. గురుస్వామి ముదలియార్ వారికి మానవ పట్టువస్త్రాలను బహూకరించి సత్కరించారు. శ్రీ గిన్నాబత్తుల రంగారావు సోదరులు, శ్రీ కుడుపేటి శ్రీరామమూర్తి నగదును బహూకరించారు.

స్థానిక త్యాగరాజ భక్త స్వర్ణోత్సవాలు, వార్షిక త్యాగరాజ, బాపూజీ, నారాయణదాస కాళ్ళ ఆరాధనోత్సవాల సందర్భంగా గత నెల 31వ తేదీన సాయంత్రం మద్రాసుకు చెందిన కుమారి రాధ, కుమారి జయలక్ష్మి గాత్రకచేరీ చేశారు.

కచేరీలో శ్రీ కందదేవి అలగరస్వామి వీణేలు, శ్రీ గురవయ్యారుదొరై మృదంగం, శ్రీ అన్నవరపు గోపాలం ఘటం వాయించి సభను జయప్రదం కావించారు.

ఆహ్వాన సంఘం ఉపాధ్యక్షులు శ్రీ జూపూడి కృష్ణ జమిందారు రాధ, జయలక్ష్మిగార్లకు స్వర్ణ పతకాలను శ్రీ బొండా వాగేశ్వరరావు ద్వారా బహూకరించారు. శ్రీ వేటూరి రామావధానులు, మరికొందరు కూడా బహుమతులను ఇచ్చారు.

శ్రీమతి పట్టమ్మాళ్ కచేరీ

స్వర్ణోత్సవం సందర్భంగా శుక్రవారం సాయంత్రం "గాన సరస్వతి" శ్రీమతి డి. కె. పట్టమ్మాళ్, శ్రీ డి.కె. జయరామన్ సహకారగానంతో గాత్రకచేరీ జరిపారు.

పాల్ఘాట్ మణి అయ్యర్ మృదంగం, శ్రీ జి. వీరరాఘవన్ వాయులీనం వాయించారు.

అనావృష్టి ప్రాంతాలలో భూమి శిస్తు వసూళ్లు

పాతబాకీలుగా జమకట్టడం "చట్టబద్ధ అవినీతి" అని గౌతు లచ్చన్న నిశిత విమర్శ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) విశాఖపట్నం, ఫిబ్రవరి 4—

కొన్ని ప్రాంతాలను అనావృష్టి బాధిత ప్రాంతాలుగా ప్రకటించి, రెమిషన్ మంజూరు చేసినప్పటికి, ఈ పంటకాలంలో భూమిశిస్తు వసూలుచేశారని, కాగా ఈ మొత్తాన్ని పాత బాకీల కింద జమ కట్టారని అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకులు శ్రీ గౌతు లచ్చన్న నిన్న ఇక్కడ పత్రికలవారితో మాట్లాడుతూ చెప్పారు.

ఈ సందర్భంగా పాలవలసనుంచి రెండు రసీదులు అందాయని, ఇట్టి చర్య చట్టబద్ధమైన "అవినీతి"అని ఈ వసూళ్ళకు జత్తులు కూడా జరుగుతున్నవని ఆయన విమర్శించారు.

వచ్చే అసెంబ్లీ సమావేశంలో చర్చకు వచ్చే వివిధ సమస్యల గుంచి ప్రస్తావిస్తూ, ప్రభుత్వ ఆర్థిక క్లిష్టపరిస్థితి సమస్య ప్రధానమైనదని. పంచాయతీలకు, పంచాయతీ సమితులకు సాధారణ గ్రాంట్లు సమకూర్చడానికి కూడా డబ్బులేదని, ప్యూనులుజీతాలు కూడా చెల్లించలేనిస్థితి ఏర్పడుతున్నదని శ్రీలచ్చన్న తెలియజేశారు.

వివిధ ప్రాజెక్టులను చేపట్టే విషయంలో రైతులు నుంచి ముందుగా అభివృద్ధి లెవీని కోరుతున్న ప్రస్తుత ప్రభుత్వ వైఖరిపై విచారం వ్యక్తంచేస్తూ, ఈ సంవత్సరంలో రైతులు తుపాను, వరదలు వంటి సహజ అరిష్టాలకు గురైనందున ఈ మొత్తాలను వారు చెల్లించజాలరని విశదీకరించారు.

బ్యాంకుల నుంచి బుణాల సేకరణకు జిల్లా కలెక్టర్లకు అధికారం

భూమి తనఖా బ్యాంకుల బుణాలను రైతులకు సమకూర్చడంకంటె వివిధ ప్రాజెక్టుల అవసరాలకు పెట్టుబడి నిమిత్తం బ్యాంకుల నుంచి బుణాలు సేకరించడానికి జిల్లా కలెక్టర్లకు అధికార మివ్వాలని అసెంబ్లీ ప్రతిపక్ష నాయకులు సూచించారు.

తెలంగాణా సమస్య

తెలంగాణా సమస్యను ప్రస్తావిస్తూ, సాధారణ స్థితి పునరుద్ధరించబడిన తరువాత నిర్ణయం గైకొంటామని వాగ్దానం చేసిన కేంద్ర ప్రభుత్వం తన మాట నిలబెట్టుకొనలేకపోయిందని, మరొక ఆందోళనకు ఏ మాత్రం తావీయరాదని ఆయన చెప్పాడు.

తెలంగాణా ప్రాంతం ప్రజలు ఆందోళనను కొనసాగించలేని స్థితిలో వున్నప్పటికి, వచ్చే ఎన్నికలలో దేవోనైనా ప్రత్యేక తెలంగాణాకు అనుకూలంగా ఓటు వేస్తారని, అందుచేత ఇప్పుడే నిర్ణయాన్ని గైకొనాలని, ఆంధ్రప్రదేశ్ ప్రమోజనాల దృష్ట్యా ప్రత్యేక తెలంగాణా వాదాన్ని బలపరుస్తానని ఆయన చెప్పారు.

తెలంగాణా విద్యార్థుల స్కాలర్‌షిప్ దరఖాస్తుల గడువు

ఈ నెల 28వ తేదీ వరకు పొడిగింపు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 4—తెలంగాణా జిల్లాలో కాలేజీలు పాఠశాలలు ఆలస్యంగా తెరచినందువల్ల భారత ప్రభుత్వపు స్కాలర్‌షిప్పుల దరఖాస్తులను స్వీకరించే గడువును ఈ నెల 28 వరకు పొడిగించబడింది.

ఈ దరఖాస్తులను రాష్ట్ర సంఘ సంక్షేమ శాఖ డైరెక్టరేట్ కార్యాలయం, ముల్కీ స్కాలర్‌షిప్ దరఖాస్తు ఫారాలు తెలంగాణాలోని పరిషత్ కార్యాలయాలలో లభిస్తాయి.

డిసెంబర్‌లో జరిగే పబ్లిక్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల విషయంలో పెరగతికి ప్రమోషన్ పొందినవారి దరఖాస్తులు చేరడానికి కూడా ఈనెల 28 వరకు గడువు పొడిగించారు.

"జీతాల స్కేల్సు సవరించాలి"

ప్రభుత్వానికి ఎన్. జి. ఓ. ల విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 4— ప్రభుత్వ రాష్ట్ర ప్రభుత్వ గుమాస్తాల సంఘం తమ జీతాల స్కేల్స్‌ను, కరువుభత్యాన్ని సవరించాలని కోరుతూ ఆర్థిక మంత్రికి విజ్ఞప్తి అందజేశారు.

అదనపు పనికి కూడా అలవెన్సు[illegible] లని వారు విజ్ఞాపన పత్రంలో సూచించారు. ఇటీవల ప్రభుత్వం కేంద్ర స్కేలులో చేసిన సవరణలు గుమాస్తాలకు అసంతృప్తి కలిగించాయని పేర్కొంటూ లోయర్ డివిజన్ గుమాస్తాలకు పూర్వము అయిదురూపాయల ఇంక్రిమెంట్ వుండగా, స్కేల్ సవరణ ఇంక్రిమెంట్ వాలుగు రూపాయలే వున్నదని, ఇది చాలా దారుణమని పేర్కొనబడింది.

లోయర్ డివిజన్ గుమాస్తాకు 110 రూపాయల స్కేల్, అప్పర్ డివిజన్ రూపాయలు స్కేల్ వుండగా గుమాస్తా సంఘం తమ విజ్ఞప్తిపత్రంలో సూచించింది.

బంగారు తాలూకాలో విద్యుత్ సరఫరా

శ్రీ నిరంజనరావు విజ్ఞప్తి

హైదరాబాద్, ఫిబ్రవరి 4 — కృష్ణా జిల్లాలోని బందరు తాలూకాలో 32 లక్షల రూపాయల ఖర్చుతో "చెస్టర్‌స్కీమ్" క్రింద విద్యుత్ సరఫరాకు కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేయవలసిందిగా రాష్ట్ర విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి శ్రీ కృష్ణమూర్తినాయుడుకు, శాసన సభ్యుడు శ్రీ బూరగడ్డ నిరంజనరావు విజ్ఞప్తి చేశారు.

బందరు తాలూకాకు చెందిన 92 వందల యతీలలో, 42 గ్రామాలకు విద్యుత్ సరఫరా చేయాలని దీనివలన ఈ ప్రాంతంలోని 50 వేల మందికి సౌకర్యం కలుగుతుందని ఆయన అన్నారు.

924 వ్యవసాయక అవసరాలకు, 42 పారిశ్రామిక అవసరాలకు, 3150 గృహావసరాలకు లాభం చేకూరుతుందని ఆయన వివరించారు.

చిత్తూరులో రమణ మహర్షి గురించి గోష్ఠి

చిత్తూరు, ఫిబ్రవరి 4— స్థానిక శారదా పీఠం ఆధ్వర్యాన శ్రీ సద్గురు సేవాశ్రమం భగవాన్ రమణమహర్షి గురించి గోష్ఠి జరిగినది. శ్రీ చిన్నయ్యస్వామి అధ్యక్షత వహించారు. శ్రీ ఎం. నాగేశ్వరరావు, శ్రీ రాయిడి నాగేశ్వరరావు, శ్రీ పెంపయ్య గోష్ఠిలో పాల్గొన్నారు.

శారదాపీఠం తరపున వక్తలను సన్మానించి వ్యవస్థాపకులు శ్రీ కె. సదా ప్రసంగించారు.

ఆకాశవాణి

శుక్రవారం ఫిబ్రవరి 6

విజయవాడ

(357 మీ (840 కిలోసై)

ఉ॥ 6.00 వందేమాతరం, 6.10 భక్తి రంజని, 6.40 అంగ్లంలో వార్తలు, 6.45 సూక్తిముక్తావళి, 6.50 పొలంపనులు, 7.00 తెలుగులో వార్తలు, 7.15 గాంధీమార్గం, 8.15 అంగ్లంలోవార్తలు, 8.30 హైదరాబాద్‌వలె మ॥ 12.30కార్మికుల కార్యక్రమం, 1.00 భక్తిజీమండలి, 1.30 అంగ్లంలోవార్తలు, 1.40 పపిడిపంటలు, 1.50 తెలుగులోవార్తలు, 2.00 ప్రసార సమాప్తి, సా॥5.55 స్థానిక ప్రకటనలు, 6.00 అంగ్లంలో వార్తలు, 6.05 ప్రాంతీయ వార్తలు 6.15 పద్యవశనం 6.25 వ్యవసాయదారులకు, 6.30 చిత్రతరంగిణి, 7.00తెలుగులో వార్తలు,7.15పంటసీమలు, 7.45 రసమంజరి,

క్రీడాభిరామం

బెంగుళూరు జట్టుకు నార్గుండ్ ట్రోఫీ కైవసం

అంతర్ విశ్వవిద్యాలయాల ఇంటర్ జోనల్ లీగ్ హాకీ పోటీలో బొంబాయిపై గెలుపు

పాలయంకోట, ఫిబ్రవరి 4—

ఇక్కడ జరుగుతున్న అంతర్ విశ్వవిద్యాలయాల ఇంటర్‌జోనల్ లీగ్ హాకీ ఛాంపియన్‌షిప్ పోటీలలో దక్షిణమండలం ఛాంపియన్లయిన బెంగుళూరు యూనివర్శిటీ జట్టు డాక్టర్ కె.ఎస్. నార్గుండ్ ట్రోఫీని కైవసం చేసుకొన్నది.

ఈ జట్టు పశ్చిమమండలం విజేతలైన 8-1, 6-1 తో ఓడించిన తెన్‌రోడ్‌వెల్ బొంబాయి జట్టును ఒకేఒక్క గోలుతో ఓడించింది.

ఈ విజయంవల్ల మూడు మ్యాచ్‌లలోను గరిష్ట సంఖ్యలో ఆరు పాయింట్లు బెంగుళూరు జట్టుకు లభించాయి. విజయ కారణమైన గోలును ఇన్‌సైడ్ రైట్ దేవయ్య కొట్టాడు చేశాడు.

విజేతకి విన్న ద్రా అవసరంవున్న ఈ పోటీలో బొంబాయి జట్టు దురదృష్టవంతులనే చెప్పాలి. ఆట రెండవ సగంలోని 25వ నిమిషంలో బొంబాయి రైట్ హాఫ్ వాస్ అద్భుతమైన తప్పించుకొంటూ బంతిని గోల్ సమీపానికి తెచ్చాడు. గోల్‌ను తప్పించడానికి బెంగుళూరు లెఫ్ట్ బ్యాక్ దాలనియన్ చేసిన కృషి విఫలమై, బంతి నెట్ కార్నర్‌లోకి వెళ్ళింది. ఇదే సమయంలో చివరి విజిల్ మ్రోగింది. అయితే, గోల్‌కంటె విజిల్ ముందు మ్రోగిందని అంపైర్లు పేర్కొనడంతో బొంబాయి, బెంగుళూరు జట్టుల మధ్య పోటీ డ్రాగా ముగియలేదు.

విజయకారణమైన గోలును ఆట ప్రథమార్థంలోనే బెంగుళూరు జట్టు సాధించింది. మొత్తం ఆటలో బాస్, డెరిక్ డ్రెగో (బొంబాయి), ప్రశంసాపూర్వకమైన క్రీడా కౌశల్యాన్ని ప్రదర్శించారు.

బెంగుళూరు జట్టులో కొత్త గోల్‌కీపర్ ఉతయ్య అద్భుతంగా ఆడుతూ బంతిని గోల్ సమీపానికి రాకుండా చూశాడు. రైట్‌బ్యాక్ తమయ్య, ముగ్గురు హాఫ్‌బ్యాక్‌లు చక్కని ఆటనే ప్రదర్శించారు.

అంతర్జాతీయ [illegible]న్స్ క్రీడాకారుల [illegible]రఘటం పోటీలు

ప్రేమ్‌జిత్‌లాల్‌పై [illegible]ర్క్ గ్రాబ్నర్ గెలుపు

[illegible] ఫిబ్రవరి 4 — ఇక్కడ [illegible] ఓపెన్ టెన్నిస్ క్రీడాకారుడు [illegible] తమకిన దేవిస్ [illegible]న్న క్లార్క్ గ్రాబ్నర్ [illegible] ఆడగాడు ప్రేమ్‌జిత్ [illegible] 6-1, 4-6, 6-4 తో [illegible] రౌండులోకి ప్రవేశించాడు.

[illegible] పోటీలు పంజాబ్ అరవై డాలర్లు. [illegible] జరిగిన ఈ మ్యాచ్‌లో గ్రాబ్నర్ అతిశక్తివంతమైన డ్రైవ్స్ కట్స్ ప్రదర్శించాడు.

ఇతర మ్యాచ్‌లలో బాడ్ కర్టిబైల్ (ఆస్ట్రేలియా) స్కోరు 4-6, 6-3, 7-5 తో [illegible] సింగ్ (ఇండియా)ను, హుసాన్ [illegible]హమ్ (పాకిస్తాన్) స్కోరు 7-5, 8-6 తో [illegible]మార్ (దక్షిణాఫ్రికా)ను, ఫ్రెడ్ స్టోల్ (ఆస్ట్రేలియా) స్కోరు 6-2, 7-5 తో బాబ్ హైహాగన్ (అమెరికా)ను ఓడించారు.

కాలిఫోర్నియా క్రీడాకారుడు టామ్ గోర్మెన్ స్కోరు 6-2, 5-7, 6-0 తో చెకోస్లొవాకియా దేవిస్‌కప్ ఆటగాడు జాన్‌కోడెస్‌పై గెలుపు సాధించాడు.

టాడ్‌బార్త్ (నార్వే రిన్యూ)ను స్కోరు [illegible]

రాష్ట్రంలో సంచారక నేత్ర చికిత్సాలయాల విస్తరణ

ప్రభుత్వం సంకల్పిస్తున్నట్టు డాక్టర్ పి. శివారెడ్డి వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 4—ప్రస్తుతం తెలంగాణా ప్రాంతంలో నిర్వహిస్తున్న సంచార నేత్ర చికిత్సాలయంతో పాటు రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలలో కూడా ఇట్టి చికిత్సాలయాలను నెలకొల్పాలన్న ప్రతిపాదనను రాష్ట్ర ప్రభుత్వం పరిశీలిస్తున్నట్టు సరోజినీదేవి కన్ను ఆస్పత్రి సూపరింటెండెంటు డాక్టర్ పి. శివారెడ్డి మొన్న ఇక్కడ వెల్లడించారు.

తమకు పద్మశ్రీ బిరుదాన్ని ప్రదానం గావించిన సందర్భంలో ఏర్పాటుచేసిన సన్మాన సభలో డాక్టర్ రెడ్డి ప్రసంగిస్తూ సరోజినీదేవి ఆస్పత్రి, దేశంలోని ప్రముఖ ఆస్పత్రులలో ఒకటిగా ప్రసిద్ధిగాంచినదని అయితే నేత్ర వ్యాధులను నివారణ దశలోనే నివారించే నిమిత్తం ఈ ఆస్పత్రిలో చిన్నపిల్లల శాఖను ప్రారంభించవలసిన అవసరం ఎంతైనా కలదని పేర్కొన్నారు.

వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు శ్రీ ఓ. పుల్లారెడ్డి, డాక్టర్ శ్రీదేవి, ప్రముఖ కవి శ్రీ సి. నారాయణరెడ్డి ప్రభృతులు ప్రసంగించిన ఈ సభకు అసెంబ్లీ స్పీకర్ శ్రీ బి. వి. సుబ్బారెడ్డి అధ్యక్షత వహించారు.

అఖిల భారత తంతి, తపాలా హాకీ టోర్నమెంట్

ఈ నెల 11 నుంచి 15 వరకు కటక్ వద్ద నిర్వహణ

కటక్, ఫిబ్రవరి 4 — ఇక్కడ బరాబతి స్టేడియంలో ఈ నెల 11 నుంచి 15 వరకు జరగనున్న అయిదవ అఖిల భారత తంతి, తపాలా హాకీ టోర్నమెంటులో వివిధ తంతి, తపాలా సర్కిల్స్ నుంచి 16 జట్టులు పాల్గొంటాయని భావిస్తున్నారు.

ఈ టోర్నమెంటు ఒరిస్సా ప్రాంతీయ తంతి, తపాలా స్పోర్ట్స్ కంట్రోల్ బోర్డు ఆధ్వర్యాన జరుగుతుంది.

ప్రభుత్వ కాలేజీల అధ్యాపకుల సంఘం ఎన్నికలు

హైదరాబాద్, ఫిబ్రవరి 4—ప్రభుత్వ కళాశాలల గెజెటెడ్ అధ్యాపకుల సంఘానికి శ్రీ వి. చంద్రశేఖరరావు తిరిగి అధ్యక్షులుగా ఎన్నికయ్యారు.

ప్రధాన కార్యదర్శి, కోశాధికారిగా శ్రీ డి. సూర్యప్రకాశరావు, ఉపాధ్యక్షులుగా శ్రీయుతులు కె. వై. ఎల్. నరసింహారావు, కె. వెంకట్రావు, వి. హెచ్. శివశంకరనారాయణ, సంయుక్త కార్యదర్శులుగా శ్రీ కె.వి. నరసింహారావు, ఇ.వి. రత్నయ్య ఎన్నికయ్యారు.

కడచినవారం రాష్ట్రంలో విజిలెన్స్ సెల్ దాడులు

68 మంది అరెస్టు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 4— కడచిన వారం విజిలెన్స్ సెల్ జరిపిన దాడులవల్ల 48 మంది అక్రమ రవాణాదారులతోపాటు మొత్తంమీద 68 మంది అరెస్టు అయినారు.

పెక్కు వాహనాలు, రవాణాదారులు అంతవుల్లోనే రెండులక్షల రూపాయలు విలువ చేసే 1450 క్వింటాల్స్ ఆహారధాన్యాలను స్వాధీనం చేసుకున్నట్లు విజిలెన్స్ సెల్ సూపరింటెండెంట్ శ్రీ గురునాథరావు తెలియజేశారు.

సీతానగరం చెక్‌పోస్టు వద్ద కడచిన శనివారం 30 క్వింటాల్స్ పేలుడుకవు బియ్యాన్ని అక్రమంగా రవాణా చేస్తున్న లారీని, విజయవాడనుంచి మద్రాసుకు వెడుతున్న లారీని అటకాయించారు.

దేవదారు పెట్టెల అడుగున బియ్యపు బస్తాలు దాచి రవాణా చేస్తూ పుండగా అటకాయించడం జరిగింది.

బియ్యంతో సహా లారీని స్వాధీనం చేసుకొన్నారు.

11బస్తాల బియ్యాన్ని రవాణాచేస్తున్న ఒక అంబాసిడర్ కారును కడచిన ఆదివారం నాడు విజయవాడలో పట్టుకొని ముగ్గురిని అరెస్టు చేశారు.

అనంతపురం జిల్లాలో 9 వేలు విలువచేసే 61 బస్తాల బియ్యాన్ని స్వాధీనం చేసుకొన్నారు.

వరంగల్లులో రైలెక్కులేకుండా వంద దాకా బియ్యం వ్యాపారం చేస్తున్న ఆగ్గురిని అరెస్టుచేశారు. వారికి 3,500 రూపాయల జరిమానా విధించారు.

పలాస, ఫిబ్రవరి 4— ఇక్కడి మున్సిఫ్ మేజిస్ట్రేటు కోర్టును మున్సిఫ్ మేజిస్ట్రేటు శ్రీ జి. అప్పలనరసింహం మొన్న ప్రారంభించారు.

శాసనసభ్యులు శ్రీ ఎస్. రాములు స్వాగతం పలికారు. శ్రీ బెంటి అప్పయ్యదొర వందన సమర్పణ కావించారు.

ఆంధ్రప్రదేశ్ స్మాల్ స్కేల్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంటు కార్పొరేషన్ లిమిటెడ్

గ్రామ్స్: "APSIDCORP" టెలిఫోను: 35311 PABX (4లైన్స్)

వారిచే సైకిల్ పార్టులు, విడి సామగ్రి డిస్పోజల్ చేయుటకు, ఉత్సాహము గల పార్టీల నుంచి అమ్మకపు కోరికలున్నవి. స్టాకులు మా జనరల్ ఇంజనీరింగ్ వర్క్‌షాపు, ఇండస్ట్రియల్ ఎస్టేటు, విజయవాడ వద్ద పనిచేయు ఏ రోజునైనా పరిశీలించుకోవచ్చును. అమ్మకపు 20-2-1970 నాటికి లేదా ఆలోపుగాని మేనేజింగ్ డైరెక్టరు, ఆంధ్రప్రదేశ్ స్మాల్ స్కేల్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంటు కార్పొరేషన్ లిమిటెడ్, బి-1-174, పబ్లిక్ గార్డెన్ రోడ్, హైదరాబాద్-4 వారికి పంపాలి.

(సం)
మేనేజింగ్ డైరెక్టర్.

విపణి వీధి

విజయవాడ, ఫిబ్రవరి 4—

బులియన్ మార్కెట్

వెండి 1 కిలోగ్రాము	475-00
10 గ్రాములు	4-80

కొబ్బరికాయలు [1000]

విజయవాడలో	590-00
పాలకొల్లులో	550-00
అమలాపురంలో	530-00

ధాన్యం (కొత్తవి)

అక్కుపట్ల 75 కి. గ్రాం.	41-00
నెంబర్లు	—

బియ్యం (పాతవి)

అక్కుపట్ల 100 కి. గ్రా	106-00
నెంబర్లు	132-00

అపరాలు

కందులు	102-00
మినుములు	104-00
పెసలు	99-00
శనగలు	135-00
వేడుశనగకాయ	—
వేడుశనగ పప్పు	—
వేడుశనగ నూనె	427-00

హైదరాబాద్ ధరవరలు

హైదరాబాద్, ఫిబ్రవరి 4— శ్రీ కె. జయప్రకాష్ రావు అండ్‌కో వారి వద్ద నేటి ధరవరలు ఈ కింది విధంగా వున్నాయి. ఫోన్: నెం. (43783).

(రేటు 100 కె. జి. లకు)

తెల్లజొన్నలు	84-00	92-00
చిప్పజొన్నలు	62-00	66-00
పచ్చజొన్నలు	66-00	68-00
పసుపు	290-00	440-00
కందులు	110-00	115-00
చిన్న కందులు	—	—
ఎర్ర కందులు (చిన్నవి)	90-00	108-00
పెసలు	100-00	103-00
మినుములు	100-00	105-00
శనగలు	120-00	123-00
ఉలవలు	44-00	45-00
వెల్లుల్లి	42-00	80-00
సజ్జలు	60-00	65-00
తైదులు	52-00	55-00
మొక్కజొన్నలు	60-00	65-00
మిరపకాయలు	380-00	500-00
చింతపండు	110-00	160-00
ఉల్లిగడ్డలు	50-00	57-00
గోధుమలు	110-00	120-00
ఎర్రగోధుమలు	—	—
కుసుమలు	110-00	150-00
నువ్వులు	220-00	250-00
ఇలాతిపలుకులు (పెద్దవి)	214-00	215-00
ఆముదాలు	130-00	132-00
వ్రత్తి గింజలు	—	—
పెద్ద కందిపప్పు	150-00	154-60
చిన్న కందిపప్పు	140-00	144-00
పెసరపప్పు	135-00	138-00
మినపపప్పు	130-00	132-00
శనగపప్పు	145-00	158-00
నిరిశనగపప్పు	124-00	125-00
ధనియాలు	150-00	160-00
ఇలాతికాయ	120-00	125-00

తలతిక్కపెళ్లాలకు- రిమ్మతిరుగుడు మందు!
కోరి కోరి నన్ను కట్టుకున్నావు- నీ కొంగున ముడి వేయాలనుకున్నావు- మన్నెమనుకున్నా- నీ బాధే మనుకున్నా మూడు ముళ్ళు వేసిన-మొగుణ్ణే మొగుణ్ణే!

ఆర్.కె. ఎన్.పి.టి. వారి

తల్లా? పెళ్లామా

N.T.రామారావు, త్రివిక్రమరావు

నేడే చూడండి!

నేడే విడుదల!

స్త్రీని సాధన మాత్రంగా వినియోగించుకొని సమాజం తన ఇనుప పాదాలక్రింద అణగద్రొక్కుతుంది! యీ దారుణ సత్యం ఆధారంగా కల్పించిన గాథే "స్త్రీజన్మ"

A.S.R. ఆంజనేయులు సమర్పించు

సురేష్ కంబైన్స్

స్త్రీజన్మ

నిర్మాత: D. రామానాయుడు దర్శకత్వం: H.S. ప్రకాశరావు

విజయ

మీరు ఎక్కడవున్నాసరే నమ్మకమైన ఆటో విడిభాగాలను టివియస్ తమ 16 ఆఫీసులు, 1,000 షాపులద్వారా లభింపజేస్తారు

మీరు టివియస్‌ను విశ్వసించవచ్చు (TVS)



ఆటో విడిభాగాలను తయారుచేయు అగ్రగణ్యులు తమ విడిభాగాలను అందజేయడానికి టివియస్ వారితోనే చేరతారు అంటే!

దక్షిణప్రాంతపు 4రాష్ట్రాలలోను నెలకొల్పబడిన 16 ఆఫీసులు, 1000 బ్రాంచీలు మారుమూలలకుకూడా విడిభాగాలను అందజేసే అవకాశమురలిగిస్తారు కాబట్టే.

సరసమైన ధరలకు విశిష్ట విడిభాగాల సక్రమ సరఫరా ఎప్పటికప్పుడు వెంటనే లభించేందుకు 20 మిలియనుల రూపాయల విలువగల సరకులను ఉంచుతారు.

టివియస్ అమ్మే ఆటో విడిభాగాలు సక్రమంగా నమ్మకంగా దొరుకుతాయని మీరు విశ్వసింపవచ్చు

నమ్మకమైన ఆటో విడిభాగాలు అమ్మకము టివియస్‌చే.

సుందరమ్ మోటార్స్ & మద్రాసు ఆటోసర్వీసు

పీర్స్ ఇండియా (బస్, లారీ, ట్రాక్టర్ కాక వర్గాలు) బ్యాటరీ - టివియస్ - ఆటోమాటిక్ ఎలక్ట్రికల్ ఎక్విప్‌మెంట్; బ్రేక్స్ ఇండియా - హైడ్రాలిక్ బ్రేక్ సిస్టమ్; సుందరమ్ క్లేటన్ - కంప్రెసర్స్ & పెట్రోల్; సైరన్ - ఇంజన్ మౌంటింగ్స్ & బుషింగ్ కిట్స్; సన్‌కాస్ట్-క్లచ్-హౌసింగ్స్. బ్రేక్ డ్రమ్స్ & కింగ్‌పిన్స్; టివియస్ హైడ్రాలిక్ బ్రేక్ పార్ట్స్, స్టాండర్డ్ బ్యాటరీ, MICO ఫ్యూయల్ ఇంజక్షన్ పార్ట్స్; KAP ఆటోపార్ట్స్, రోలాన్ సైలెంట్ బ్లాక్స్, QHR టైరాడ్ ఎండ్స్; హెల్లాహారన్స్, డ్యాంకోరాయల్ గ్యాస్ కట్స్ & రేడియేటర్స్; ట్రాంకో వాల్వులు, ఆల్టైట్ బల్బులు; పెన్నర్ ఫ్యాన్ బెల్టులు; NBC-బాల్‌బేరింగ్స్; సెరడో బ్రేక్ లైనింగ్స్ & క్లచ్ ఫేసింగులు, AP బ్యాలెన్సింగ్ పిస్టంగులు; రబర్ లైన్ ప్రెసిషన్ పార్టులు, ట్రిప్ పిస్టర్ ఎలిమెంట్; ABC రోలర్ బేరింగులు; TEX టైపర్ అర్మేచ్చు & బ్లేడులు; టార్సన్ టివియస్ స్ప్రింగులు మరియు రీవులు.

నమ్మకమైన ఆటో విడిభాగాల అమ్మకము IMPAL వారిచే

టార్సన్-టివియస్ స్ప్రింగులు మరియు రీవులు; న్యూస్ట్రిక్-టివియస్ ఆయిల్ సీలులు; బ్రేక్స్ ఇండియా-గ్రైండింగ్ బ్రేక్ ఎక్విప్‌మెంట్ & లైనింగులు; సన్‌కాస్ట్‌క్లచ్ హౌసింగులు, బ్రేక్‌డ్రమ్స్ & కింగ్ పిన్నులు; సైరన్ ఇంజను మౌంటింగులు & బుషింగ్ కిట్టులు; రెమ్-ఇండియా ట్రాన్స్‌మిషన్ గియర్స్; MJC ఆటోమాటిక్ స్విచ్‌లు; ABC బేరింగులు; ఆటోలెక్ ఆటోపార్ట్స్; రిగునుక చేయబడిన రోలర్ & సేవర్ రోలర్ బేరింగులు. చెవర్లే, బ్యూయిక్, ఓల్డ్స్ మొబైల్, పోంటియాక్, క్యాడిలాక్, GMC ట్రక్కులు, వాక్సర్ కార్లు, బెడ్‌ఫర్ ట్రక్కులు మరియు ఓపెల్ మొదలగు ఇండ్లకు నమ్మకమైన GM విడిభాగాలు; రెలకోప్రోడక్ట్స్; AC ఫ్యూయల్ పంపులు, TRW బొలెరో ఇంజను మరియు టివియస్ విడిభాగాలు, కెంట్-మూర్ బూట్స్ మరియు గ్యారేజీ పరికరాలు, పెడిక్ పిస్టన్ రింగులు.

టివి సుందరమ్ అయ్యంగార్ & సన్స్ ప్రైవేట్ లిమిటెడ్
మదురై-తిరుచి-తిరునల్వేలి-పుదుక్కోట్టై-శేంపు కోయంబత్తూరు-తిరువనంతపురము-ఎర్నాకులము.

సుందరమ్ మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్
మద్రాసు-బెంగళూరు-కరీంనగర్-విశాఖపట్టణము.

మద్రాసు ఆటో సర్వీస్ ప్రైవేట్ లిమిటెడ్
మద్రాసు-బెంగళూరు-విజయవాడ

ఇండియా మోటార్ పార్ట్స్ & అక్సెసరీస్ లిమిటెడ్ మద్రాసు

TVS - 5279

Kiron

Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-2
Editor : Narla Venkateswara Rao